నవతెలంగాణ
వరంగల్-ములుగు
శుక్రవారం సెప్టెంబర్ 27, 2024

మహిళా లోకానికి స్ఫూర్తి చాకలి ఐలమ్మ

వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

మహిళా లోకానికి స్ఫూర్తి చాకలి ఐలమ్మ అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. పర్వతగిరి మండల కేంద్రంలోని స్థానిక జెడ్పీఎస్-ఎస్ పాఠశాలలో హెచ్ ఎం పాక రమేష్‌బాబు, మండలంలోని చింత నెక్కొండలో హిత కారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గటిక మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు అనిల్‌రావు పాల్గొన్నారు.



సజనాత్మకత వెలికి తీసేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

విద్యార్థులలో దాగి ఉన్న సజనాత్మకత, నైపుణ్యత వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం వరంగల్ పట్టణంలోని ఏవీఈ కళాశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభ కార్యక్రమానికి హాజరై వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులను సామాజిక సమస్యలకు పరిష్కారం చూపేలా విద్యార్థుల ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకురావడంతో పాటు వారు భావి శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయుక్తమవుతాయన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దక్పథం పెంపొందించాలనే ఉద్దేశంతో జిల్లాస్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రకతికి దగ్గరగా పరిశోధనలు చేసి, సైన్స్ ప్రాముఖ్యతను విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధన సాగించాలన్నారు.రాబోయే రోజుల్లో కొత్త కొత్త ఇన్నోవేషన్ రూపకల్పన జరగాలని, ఇక్కడి ప్రదర్శనలు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించబడాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొంటున్న విద్యా ర్థులందరికీ అభినందనలు తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన 45 రకాల ఎగ్జిబిట్స్ ను సందర్శించి, పరిశీలించారు. విద్యార్థులను ఆయా ఎగ్జిబిట్స్ గురించి వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి యువజనోత్సవాలు, సైన్స్ మేళా సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో డీఈవో జ్ఞానేశ్వర్, డిఐఈఓ, డిగ్రీ కాలేజ్ నోడల్ అధికారి నవీన్, జిల్లా సైన్స్ అధికారి కో కన్వీనర్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ భుజంగారెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.



తల్లులు బిడ్డ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

పీడీపీవో మధురిమ

నవతెలంగాణ-నల్లబెల్లి

ప్రతి తల్లి బిడ్డ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు ఉండే విధంగా చూసుకోవాలని సిడిపిఓ మధురిమ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పోషణ మాసం సందర్భంగా గురువారం హెల్త్, ఐసీడీఎస్ ఆధ్వ ర్యంలో సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో నరసింహమూర్తి పాల్గొని మాటా డారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించి స్వచ్ఛ మండలం కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సీడీపీఓ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, వారి అభివద్ధి కోసం ప్రతి ఒక్కరూ కషి చేయాలని సూచించారు. అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు వారి డ్యూటీని సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. జిల్లా పోషణ అభియాన్ డిసి కార్తీక్ మాట్లాడుతూ పిల్లల లోపపోషణ గల పిల్లలను గుర్తించి సాధారణ స్థితికి తీసుకురావడానికి పది అంశాలపై అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ హేమలత, శ్రీదేవి, వైద్య అధికారులు రవీంద్ర నాయక్, ఆచార్య, పిహెచ్ఎన్ఓ కోమల, హెల్త్ సూపర్వైజర్ హెప్సిబా, కనకలక్ష్మి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



చెన్నారావుపేట : మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో చిరు ధాన్యాల సంవత్సరం-పోషక పక్షం కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాధ పాల్గొని గర్భిణులు, పిల్లలకు, తల్లులకు చిరు ధాన్యాలు, పోషక విలువలు వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఖాదర్ పేట, గొల్లపల్లి, గొల్లభామ తండా, అడ్డ బాట తండా అంగన్వాడీ టీచర్లు జ్యోతి, కమల, సుగుణ, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

డీసీసీబీలో టేస్కాబ్ చైర్మన్ ఆకస్మిక తనిఖీ

నవ తెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మున్సిపాలిటీలో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డిసిసిబి) బ్యాంక్‌ నీ తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రుణమాఫీ-2024 కింద లబ్ధి పొందిన రైతులకు తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వాలని,అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలిడ్ ఆధార్లుగా ఉన్న ఎర్రర్‌లను ప్రభుత్వం అనుమతితో సరైన ఆధార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలని సూచించారు. బంగారం రుణాలు,లోన్ రికవరీపై దష్టి సారించాలని బ్యాంక్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ రాజేష్ ఖన్నా, బ్యాంక్ మేనేజర్ సమత,బ్యాంక్ సిబ్బంది ఉన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-నర్సంపేట

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని రాజుపల్లె గ్రామానికి చెందిన ఆకుల శ్రీనివాస్ మృతి చెందగా అతని కుటుంబాన్ని మున్నూరు కాపు పటేల్ పరపతి సంఘం అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్. జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సందర్శించారు. శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పరాచకపు సదానందం, ఆలువాల బిక్షపతి, ఉపాధ్యక్షుడు కడారి కుమార్ స్వామి, నాడెం సాంబయ్య, పంబి చంద్ర మొగిలి, మాదాసి వెంకటేశ్వర్లు. నూకల కృష్ణమూర్తి. శీలం రమేష్, నూకల వీరభద్రరావు, సత్తు అశోక్, మహా లక్ష్మి వెంకట రామనర్సయ్య, పసునూటి వెంకటరామ నరసయ్య పుట్టా హనుమయ్య, వేల్పుల శ్రీధర్ పాల్గొన్నారు.



సహ చట్టం నియోజకవర్గ కన్వీనర్‌గా రాహుల్

నవతెలంగాణ-పర్వతగిరి

సమాచార హక్కు రక్షణ చట్టం-2005 రాష్ట్ర కమిటీ రిక్రూట్మెంట్ ఇంచార్జ్, ఆర్టిఐ లైవ్‌న్యూస్ సీఈవో చందమల్ల సుధాకర్ ఆదేశాల మేరకు వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్‌గా ఎద్దు రాహుల్‌ను నియమించారు. గతంలో వివిధ విద్యార్థి సంఘాలలో చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసంప్రయత్నం చేస్తూ, సామాజిక అవగాహనతో ఎన్నో సమస్యలు ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. రాష్ట్ర కమిటీ గుర్తించి వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జిగా సమాచార హక్కు రక్షణ చట్టం-2005 లో నియామకం చేశారు. ఈ సందర్భంగా ఎద్దు రాహుల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ అధ్యక్షులకు, అన్ని మండలాల అధ్యక్షులకు కతజ్ఞతలు తెలిపారు.



పరిసరాల్లో నీటి నిల్వ ఉంచకూడదు

జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఆరు బయట పాత్రలలో ఎక్కువ కాలం నీరు నిలువ ఉండడం వల్ల వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని జిల్లా వైద్య అధికారి డాక్టర్ అప్పయ్య అన్నారు. ప్రస్తుత వర్షాకాలం మధ్యలో ఉన్నప్పటికీ ఆరోగ్యశాఖ తరపున కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తతే అవసరమని అవగాహన కల్పిస్తూ గురువారం పసర గ్రామ పంచాయతీలో డాక్టర్ సుహాన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య పరిశీలించారు. అప్పటి వరకు 52పేషెంట్లను పరీక్షించగా అందులో ఐదుగురికి జ్వరాలతో బాధ పడుతున్నట్లు నమోదు చేశారు. వారికి మలేరియా, డెంగ్యూ ఆర్డిటి పరీక్షలు నిర్వహించారు. తర్వాత అభ్యుదయ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుహానా అంగన్వాడి సూపర్‌వైజర్, టీచర్స్, ఏఎన్ఎం సంపూర్ణ ఆశలు పాల్గొన్నారు.



ములుగు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలి

ములుగు జిల్లా పోలీసుల పని తీరు భేష్

అభినందించిన మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

డ్రగ్స్ రహిత జిల్లా గా ములుగు జిల్లా ఉండాలని మాదక ద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. జిల్లాలోని జాకారంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శభరిష్ ఆధ్వర్యంలో చేపట్టిన మాదక ద్రవ్యాల అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జిల్లా యువతకు జిల్లాస్థాయి వాలిబాల్ పోటీల ముగింపు కార్యక్రమానికి మంత్రి డాక్టర్ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మాదకద్రవ్యాలకు బానిసైతే ఉజ్వల భవిష్యత్తు అంధకారమవుతుందని, యువత వ్యసనాలను వీడి లక్ష్యం వైపు అడుగులేసి ఉన్నత స్థాయికి చేరుకుని భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని, మానవ జన్మ ఎంతో ఉత్తమమైనదని.. కానీ చెడు వ్యసనాల కారణంగా అనారోగ్యం పాలైన చాలామంది అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచానికి ఉగ్రవాదం తర్వాత అంతటి పెనుసవాలుగా డ్రగ్స్ వినియోగం మారింద న్నారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు కూడా డ్రగ్స్ చేరడం ఆందోళన కలిగించే విషయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల మాఫియా ప్రపంచాన్ని గడగడలాడించి, కోట్లు కొల్లగొడుతోందన్నారు. మాదకద్రవ్యాల మత్తులో లైంగిక దాడులు, హత్యలు చేస్తున్నారని, పెద్దపల్లిలో చిన్నారిపై లైంగికదాడి హత్య ఘటన మనసును కలవరపెట్టిందన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తొలిరోజు నుంచే డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్న విషయాన్ని సీతక్క గుర్తు చేశారు. అనంతరం వాలిబాల్‌లో గెలిచిన విజేతలను మోడల్స్ తో సత్కరించి షీల్డ్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఏజెన్సీ గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి

తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-ములుగు

ఏజెన్సీ గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.గురువారం మండలంలోని జగ్గన్నగూడెం సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభ దబ్బకట్ల శోభన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా తుమ్మల వెంకట్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్క రించ డంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని, జగ్గన్న గూడెంలో ఎక్కువ మంది వ్యవసాయమే జీవనా ధారంగా బతుకుతున్నారని, అనేకమందికి పటా ్టదారు పాసుపుస్తకాలు, పోడు భూములకు హక్కు పత్రాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు గ్రామస్తులకు తునికాకు బోనస్ అందలేని, వెంటనే వారికి బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులు బొగ్గుల వాగుతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించి కాసిందేవిపేట నుంచి అంకన్నగూడెం వరకు రోడ్డు పనులు ప్రారంభించాలని కోరారు.



జగ్గన్నగూడెం సీపీఐ(ఎం) గ్రామ కమిటీ ఎన్నిక

జగన్నగూడెం గ్రామ శాఖ కార్యదర్శిగా దెబ్బకట్ల శోభన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. కమిటీ సభ్యులుగా చెరుకుల సునీల్, గుమ్మడి వెంకటేశ్వర్లు, చెరుకుల శ్రీను, నాలి వెంకటేశ్వర్లు, నాలి కిషోర్, దుగ్గి కిరణ్, ఈక కిరణ్, దుగ్గి శ్రీను, పిడబోయిన చిన్న సారయ్య, మాడవి సాంబయ్య, మాడవి రాజు, రాజు, ఇక నారాయణ, కమిటీని మా సభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్, పార్టీ మండల కార్యదర్శి ఎండి గఫూర్ పాషా, మండల కమిటీ సభ్యులు రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వీరనారి చిట్యాల ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఐలమ్మ 129వ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ములుగు

భూమి కోసం.. భుక్తి కోసం.. బానిస సంకెళ్ల విముక్తి కోసం జరిగిన పోరాటంలో నిప్పుకణికగా నిలిచి, ఆడది అబల కాదు సబల అని నిరూపించిన వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ 129వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలనలో మగ్గుతున్న తెలంగాణలో తొలి భూ పోరాటానికి, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అన్నారు. దొరల దాష్టీకానికి ఎదురుతిరిగి తన పంట గింజలు రక్షించడమే కాకుండా, నాటి నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఎందరికో స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ సాయుధ పోరాటంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా వెనుకబడిన తరగతుల అభివద్ధి అధికారి రవీందర్ రెడ్డి, బిసి సంఘ నాయకులు, సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

మేయర్ గుండు సుధారాణి,

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్

పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా కషి చేస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హి సేవా-2024 కార్యక్రమంలో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ వారి సహ కారంతో పారిశుద్ధ్య సిబ్బంది, సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్లకు బల్దియా ప్రధాన కార్యాలయం ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి నగర మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మేయర్‌లకు వైద్య పరీక్షలు చేశారు. ఎమ్మెల్యే, మేయర్ కమీషనర్‌ల చేతుల మీదుగా పారిశుద్ధ్య సిబ్బందికి, హెల్త్ కార్డ్‌లు, హెల్త్, పిపిఈ కిట్‌లను అందజేశారు. డాక్టర్లు కార్మికులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షల తీరును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బల్దియాలో అధికంగా మహిళ కార్మికులు ఉన్నారని, హెల్త్ క్యాంపులో భాగంగా క్యాన్సర్ స్క్రీనింగ్, పరీక్షలు నిర్వహిస్తున్నమని, సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి ప్రతిమ హాస్పిటల్ వారి సహకారాన్ని తీసుకుంటున్నమన్నారు. ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ఆరోగ్యంగా ఉండాలన్నదే బల్దియా ప్రధాన ఉద్దేశ్యం అని, ఉద్యోగులకు ఆరోగ్య భద్రత ఉన్నపుడు మాత్రమే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంద న్నారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ కార్పొరేషన్‌లో పని చేస్తున్న సానిటేషన్ సిబ్బందికి మాస్టర్ చెకప్ కోసం ఆరోగ్య కార్డులు అందజేయాలని ప్రతిమ హాస్పిటల్ వారిని కోరినట్టు తెలిపారు. కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే మాట్లాడుతూ శానిటేషన్ విభాగంలో మహిళ కార్మికులదే సింహభాగం అని,వారి ఆరోగ్య పరిరక్షణ దష్ట్యా క్యాన్సర్ పరీక్షల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, డయాగ్నోసిస్‌తో పాటు మందులు కూడా అందజేయనున్నట్టు పేర్కొన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా అందించాల్సిన వైద్య సౌకర్యాలు అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సిహెచ్ఓ రమేష్, టిపిఓ రాజేష్‌గౌడ్, డిఎఫ్ఓ శంకర్‌లింగం పాల్గొన్నారు.



ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-పర్వతగిరి

అనారోగ్య సమస్యలతో బాధ పడుతూ ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన వరంగల్ జిల్లా పర్వత గిరి మండలం వడ్లకొండలో గురువారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు వడ్ల కొండకు చెందిన అల్లునూరి సమ్మయ్య (76)కు ఇద్దరు మల్లేశం, రాజు కుమా రులు, ఒక కుమార్తె సరిత ఉన్నారు. కాగా గత 15ఏళ్ల క్రితం సరిత భర్త మృతి చెందగా సమ్మయ్య తన భార్య బాగ్యమ్మతో వరంగల్ లో ఉంటు న్నాడు. సమ్మయ్యకు కొద్ది రోజులుగా బీపీ, షుగర్, టీబీ వ్యాధి సోకడంతో మందులు వాడుతున్నాడు. దీంతో ఆర్థిక సమస్యలు తలెత్తడంతో విసుగు చెంది మనస్థాపానికి గురయ్యాడు. గురువారం ఫించన్ తీసుకోవడానికి వెలుతున్నానని చెప్పి వడ్లకొండకు వచ్చాడు. తన ఇంటి సమీపంలోని మామిడి తోటలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య బాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.



బావిలో పడి వద్ధుడు మృతి

మండలంలోని అన్నారంలో ఓ వృద్ధుడు ప్రమాదవ శాత్తు బావిలో పడి మృతి చెందాడు. ఎస్సై ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం...గుంజ అబ్బయ్య(86) ఈనెల 23న ఇంటివద్ద నుంచి బహిర్భూమికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు చుట్టు పక్కల, బంధు వుల ఇండ్ల వద్ద ఆచూకి కోసం వెతకారు ఎక్కడా ఆచూకి దొరకలేదు. గురువారం అన్నారంలోని బుర్ర యాకయ్య ఇంటి ముందు బావిలో అబ్బయ్య మృతి చెంది పైకి తేలి కనిపించాడు. కాగా మనుమడు వెంకటేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

ఒక ఉపాధ్యాయుడికి ఒకే ప్రమోషన్ వచ్చే సాఫ్ట్‌వేర్‌ను ఉపగించాలి

టీఎస్ యూటీఎఫ్ డిమాండ్

నవతెలంగాణ-ములుగు

లెఫ్ట్ ఓవర్ ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు కూడా కామన్ జైనింగ్19 జూన్ 2024ని పరిగణించాలి టీఎస్ యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి వాసుదేవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల ప్రమోషన్ విధానంలో మ్యానువల్ కౌన్సిలింగ్ విధానంలో కాకుండా వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ప్రమోషన్స్ ఇవ్వడం వల్ల ఒకే ఉపాధ్యాయునికి రెండు మూడు సబ్జెక్టులలో ప్రమోషన్ వచ్చిందని,దీంతో ప్రతి ఉపాధ్యాయుడు కేవలం ఒకే ఒక సబ్జెక్టులో జాయిన్ అయినట్టు తెలిపారు. కానీ ఈ పరిణామం వల్ల మొదటి విడతలో ప్రమోషన్ పొందిన జూనియర్ ఉపాధ్యాయుల కంటే లెఫ్ట్ ఓవర్లో ప్రమోషన్ పొందిన సీనియర్ ఉపాధ్యాయులు వారి కంటే సీనియార్టీలో జూనియర్ అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఒక ఉపాధ్యాయునికి ఒక ప్రమోషన్ వచ్చేలా ఉండే సాఫ్ట్వేర్ ఉపయోగిస్తే అన్యాయం జరగకుండా ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల వెంకటస్వామి, ములుగు మండల అధ్యక్షులు జి తిరుపతయ్య, ములుగు మండల ప్రధాన కార్యదర్శి కె శివరాం పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి

నవతెలంగాణ-ములుగు

మండలంలోని ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ఎస్టీయు వెంకటాపూర్ మండల శాఖమండల శాఖ అధ్యక్షుడు లకావత్ శ్రీనివాస్ నాయక్, ప్రధాన కార్యదర్శి గజవెల్లి విష్ణుమూర్తి కోరారు. ఎస్టీయు వెంకటాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం నూతనంగా వెంకటాపూర్ మండల విద్యా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన టీ ప్రభాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

బాధితులకు సత్వర న్యాయం అందించాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు చట్టలకు లోబడి న్యాయం అందించాలని వరంగల్ పోలీస్‌కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా అన్నారు.వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నేర సమీక్షా సమావేశాన్ని గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించారు. కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో సీపీ ముందుగా పెండింగ్‌లో వున్న ప్రధానకేసుల దర్యాప్తు, వాటిపురోగతి, కేసుల్లోని నిందితుల అరెస్టులో ఆలస్యానికి గల ప్రధాన కారణాలపై స్టేషన్ వారిగా అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులకు పలుసూచనలు, సలహాలను అందజేస్తూ కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్ధతిని కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని,అలాగే కేసు నమోదైన వారంరోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. స్టేషన్ అధికారులు ప్రతీరోజు ఒకగంటపాటు పెండింగ్ కేసులపై సమీక్షా జరపాలని, దర్యాప్తులోని కేసుల్లో బాధితులకు వీలైనంత వరకు న్యాయం చేయాలని, ప్రజావాణి, డీజీపి కార్యాలయం నుండి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి క్షేత్ర స్థాయిలో విచారణ చేయాలని, పోలీస్ అధికారుల పనితీరుపైనే వరంగల్ పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు అధారపడి ఉంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.

అనంతరం శాంతి భద్రతల అంశాలపై పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రౌడీషీటర్లపట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై నిరంతరం నిఘా వుండాలని, బాలికలు, మహిళల మిస్సింగ్, ఆపరహణ కేసుల్లో ఆలసత్వం వహించకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలనిన్నారు. గతంలో నమోదైన గంజాయి కేసుల్లో తప్పించుకొని తిరుగుతున్న నిందితులను పట్టుకోనేందుకుగాను ప్రత్యేకబృందాలను ఏర్పాటు చేయాలని, కమిషనరేట్ పరిధిలో నిరంతరం కార్డన్‌సెర్చ్ తనీఖీలు నిర్వహించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సెఫ్టీ విభాగంతో కలిసి పనిచేయాలని, ముఖ్యంగా రొడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ప్రధానంగా ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు చేపట్టాలని, అలాగే ట్రిపుల్ సి విభాగం నుండి వచ్చే ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై ఎప్పటికప్పుడు అధికారులు ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, రవీందర్, అదనపు డిసిపిలు, సంజీవ్, సురేష్ కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు,ఎస్.ఐలు పాల్గోన్నారు.

ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య

నవతెలంగాణ-శాయంపేట



న్యూరో సమస్యతో బాధపడుతున్న యువతి బొమ్మకంటి ఊహ (28) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకున్నట్లు ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని గట్లకానిపర్తి గ్రామానికి చెందిన బొమ్మకంటి సురేష్‌తో నడికూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన మేకల ఇంద్ర పోశయ్య దంపతుల కుమార్తె ఊహ వివాహం 2017 ఏప్రిల్ 29న జరిగింది. వీరికి ఆరేళ్ల పాప, మూడేళ్ల కుమారుడు ఉన్నారు. ఊహ గత కొంతకాలంగా న్యూరో సమస్యతో బాధపడుతుంది. బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఊహ అత్తమామలు శాయంపేటకు పని నిమిత్తం వెళ్లి ఇంటికి రాగా, ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఊహ ఆత్మహత్య చేసుకొని కనబడింది. ఊహ తల్లి మేకల ఇంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-హసన్‌పర్తి



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66వ డివిజన్ హసన్‌పర్తికి చెందిన గుడికందుల ఎర్రగట్టు అనారోగ్యంతో మరణించడంతో గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు వారి నివాసానికి వెళ్లి భౌతికదేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆకుతోట బిక్షపతి, పెద్దమ్మ సమ్మక్క, గాజుల రాజమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కనపర్తికిరణ్, మాజీజెడ్పీటీసీ వెంకన్న, మేకల ఆనంద్, వెంకటస్వామి, బల్సుకూరి శ్రీనివాస్, వీసం సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అజ్మీరా శ్రీనివాస్‌కు డాక్టరేట్


నవతెలంగాణ-హసన్‌పర్తి



వరంగల్ కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ (కిట్స్)లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసిఈ) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న అజ్మీరా శ్రీనివాస్ డాక్టరేట్ పట్టాపొందాడు. డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్, జెయన్ టియుకె, కాకినాడ నుండి శ్రీనివాస్ పిహెచ్‌డీ డిగ్రీని పొందారు. అజ్మీరా శ్రీనివాస్ పిహెచ్‌డి పరిశోధన లెవల్ సెట్ సెగ్మెంటేషన్ ఆఫ్ మామోగ్రం ఇమేజస్ యూజింగ్ కకూసెర్చ్ బెస్ట్‌ఆప్టిమైజేషన్ అనే వినూత్న సాంకేతిక అంశంపై జరిగింది. జెయన్ టియుకె, కాకినాడ సాంకేతిక విశ్వ విద్యాలయానికి సమర్పించారని తెలిపారు. అతనిపిహెచ్‌డి పరిశోధనలను గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలోని ఈసిఈ విభాగం ప్రొఫెసర్, డా.వివికెవి ప్రసాద్, ఈసిఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లీలా కుమారి సంయుక్త పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల చైర్మన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి నారాయణ రెడ్డి, కిట్స్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్,ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి, హెచ్ఓడీలు ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, డాక్టర్ రాముడు, డాక్టర్ డి.ప్రభాకరా చారిలు శ్రీనివాస్‌ను అభినందించారు.

యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-భీమదేవరపల్లి



హసన్‌పర్తి పోలీసులు కొడతారనే భయంతో యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ముల్కనూరు వడ్డెర కాలనీలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. మృతుడి తల్లి ఐలమ్మ తెలిపిన వివరాల ప్రకారం గొల్లెన అశోక్ (32) కూలిపని చేస్తూ జీవిస్తున్నాడు. గత రెండురోజుల క్రితం హసన్‌పర్తి పోలీసులు సెంట్రింగ్ బాక్సులు దొంగిలిం చావు అంటూ అదుపులోకి విచారణచేశారు. బుధవారం సాయంత్రం ఇంటికి పంపించి గురువారం ఉదయం రమ్మన్నారు. మళ్లీ స్టేషన్‌కి వెళితే కొడతారేమోనని భయంతో అశోక్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

ఆర్థిక ఇబ్బందులతో నగల వ్యాపారి ఆత్మహత్య.

నవతెలంగాణ-పరకాల



ఆర్థిక ఇబ్బందులతో నగల వ్యాపారి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం పట్టణంలో చోటుచేసుకుంది. పోలీస్, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పరకాలకు చెందిన నగలవ్యాపారి కడార్ల రామాచారి (53) కూరగాయల మార్కెట్ వీధిలో అన్నపూర్ణ జ్యువెలర్స్ వ్యాపారం చేస్తూ ఆర్థిక ఇబ్బందులు ఏర్పడడంతో గత కొంతకాలం నుండి మనోవేదనకు గురవుతున్నారని ఈ క్రమంలో బుధవారం సాయంత్రం ఇంటికి రాకపోవడంతో జువెలరీ షాప్‌కు వెళ్లి చూడగా పని ఉందని చెప్పడంతో వెనుదిరిగి వెళ్లానని అయినను తిరిగి రాకపోవడంతో గురువారం ఉదయం 10 గంటలకు షాప్‌దగ్గరికి వెళ్లి పిలవగా పలకకపోవడంతో అనుమానం వచ్చి అరవడంతో చుట్టుపక్కల వాళ్ళు వచ్చి షట్టర్ తీసి చూడగా విద్యుత్ వైర్‌తో ఫ్యాన్ కు ఉరేసుకొని ఉండడం చూసి కిందికిదించి స్థానిక పోలీసులకు సమాచారం అందజేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

సర్టిఫికెట్ల జారీలో అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పరకాల



పట్టణ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో విద్యార్థులకు కులం, ఆదాయం, నివాసం,గ్యాప్ సర్టిఫికెట్లు అందించుటలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్ఓ డాక్టర్ నారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయంలో ఉన్నత చదువు అవసరాల కోసం విద్యార్థులు సర్టిఫికెట్లను మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసి తహశీల్దార్ కార్యాలయం నుండి పొందుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అధికారులు సకాలంలో సర్టిఫికెట్లను పరిశీలించకుండా కాలయాపన చేస్తూ సార్ లేడని, వెరిఫికేషన్ వెళ్లారని ,ఎప్పుడు వస్తారో తెలియదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఏం చేసేది లేక వేను తిరిగే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఇప్పటికైనా విద్యార్థులకు సకాలంలో సర్టిఫికెట్లు అందించే విధంగా చొరవచూపి నిర్లక్ష్యపు అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హేమంత్, సాయి తేజ, యశ్వంత్, అన్వేష్ ,తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక వీరనారి ఐలమ్మ







నవతెలంగాణ-సయాంనగర్

తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు, అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి వీరనారి ఐలమ్మ ప్రతీక అని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల కుమారస్వామి అన్నారు. ఐలమ్మ 129వ జయంతిని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం రాంనగర్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కుమారస్వామిమాట్లాడుతూ వీరనారి ఐలమ్మ జీవిత విధానం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. భూస్వాముల దమనకాండకు వ్యతిరేకంగా నిలబడి అణగారిన రైతులకు ధైర్యం, స్ఫూర్తి ఇచ్చిన ఆమె సాహసం, ధైర్యం తెలుగునేలలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తన పోరాటంతో ఆర్థిక, సామాజిక సమానత్వం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి అన్యాయాలను ఎదుర్కొన్న ఆమె నాయకత్వం ప్రతీ వర్గానికి ఆదర్శం అని కొనియాడారు. రజక వృత్తిదారుల సంఘం తరపున మహిళా సాధికారత, సామాజిక సమానత్వం కోసం ఐలమ్మ చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ, ఆమె ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా, రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించారు. గత ప్రభుత్వం ఏదైతే ఉచిత కరెంటు రజక వృత్తిదారులకు ఇచ్చిందో అది మళ్లీ అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా 50ఏళ్ల పైబడిన వారికి ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లాపెల్లి మానస, రాయరాకుల సబిత, మాండరాజు రమాదేవి, పాశం పద్మ, గూడెల్లి పావని, అక్కినపల్లి రాజు, పొట్లపల్లి రాజు , ఉప్పునగేష్, సంతోష్‌కుమార్, అనిత, అశోక్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

రజక ఉద్యోగుల అసిసోయేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో రజక ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో గురువారం రోజున తలసేమియా బాధితులను కాపాడేందుకు రక్తదానశిబిరంను ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరానికి అతిదులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్, వర్ధన్నపేట శాసన సభ్యులు కె.నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పి.ప్రావీణ్య, జీడబ్ల్యుఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే విచ్చేసి ప్రారంభించి, రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్‌చందర్‌రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రక్తదాతలు పాల్గొన్నారు.

సుబేదారి : తెలంగాణ వీరనారి ఐలమ్మ 129వ జయంతిని ఆర్ట్సుఅండ్ సైన్స్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షత న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ప్రిన్సిపాల్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, ఏఆర్ అశోక్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

శాయంపేట : చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు జాలిగపు అశోక్, రాయరాకుల మొగిలి, ఉప్పురాజు, వంగరి సాంబయ్య, నడిగోట్టు రాజమౌళి, సాంబయ్య, పున్నం సదానందం, కొత్తపల్లి రవీందర్, ఫైండ్ల రమేష్, చేరాలు, పరమేష్, తిరుపతి, కిరణ్, రంజిత్, అరవింద్, అఖిల్, అశ్విత్ పాల్గొన్నారు. కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, చిందం రవి, నిమ్మల రమేష్, మారేపల్లి వరదరాజు, బిక్షపతి, రాము, వీరన్న, తిరుపతి, శంకరాచారి పాల్గొన్నారు.

న్యూ లయోలా హైస్కూల్లో ...

హనుమకొండ కుమార్ పెల్లిలోని న్యూ లయోలా హైస్కూల్లో చిట్యాల ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

బీఎస్ఎఫ్ కేయూ ఇన్చార్జి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో ప్రధాన గ్రంథాలయం ముందు వీరవనిత ఐలమ్మ 129వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు నాగరాజు,రమేష్, మహేందర్ రాజు కుమార్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వరంలో...

చాకలి ఐలమ్మ 129వ జయంతిని నార్లగిరి రమేష్ అధ్యక్షతన గురువారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి ఐలమ్మ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పులి రజనీకాంత్, కుసుమ లక్ష్మీనారాయణ, ఉడుతల సారంగపాణి, కనకరాజు, శ్రీనివాస్, హరినాథ్, మోహన్,రాజు, సుంచుకృష్ణ, సల్వాజీ రవీందర్‌రావు,పరుశురాములు, రాజు, శ్రీనివాస్, శ్రీధర్‌రావు, జానకిరాములు, రమేష్, అఫ్జల్, దేవి, రామ్మూర్తి, గండ్రకోట రాకేష్ యాదవ్, నగేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పీడీసీఎల్ కార్యాలయంలో...

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ విద్యుత్ భవన్ కార్పోరేట్ కార్యాలయంలో గురువారం వీరనారి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, ఇంచార్జ్ డైరెక్టర్లు వి. తిరుపతి రెడ్డి, మధుసూదన్ వీరనారి చాకలిఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డైరెక్టర్ ఫైనాన్స్ వి.తిరుపతిరెడ్డి, ఇంచార్జ్ డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్, సిజిఎంలు కె.తిరుమల్ రావు, కె.కిషన్, రవీంద్రనాథ్, కెఎస్.గుట్ట, జాయింట్ సెక్రటరీ రమేష్, డిఈ కె.అనిల్ కుమార్, శ్రీధరచారి, ఏఎస్.రమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : వీర వనిత చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా నడికుడ రజక సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల సమితి రాష్ట్ర కో-కన్వీనర్ దురిశెట్టి చంద్రమౌళి, దురిశెట్టి రాజయ్య, గొల్లపెల్లి మహేందర్, పోచనపల్లి వెంకటేష్, వైనాల సారయ్య, ఉప్పుల సాయిలు, కుడ్ల మహలాల్‌రావు, గోనెల శరత్, తాల్ల నవీన్, రవి, చంద్రమౌళి, సంపత్, సంతోష్, కుమారస్వామి, ఐలయ్య, వీరస్వామి, సంపత్, శ్రీకాంత్, శ్రీనివాస్, లక్ష్మీకిరణ్, సంతోష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పరకాల : తెలంగాణ పోరాట యోధురాలు ధీరవనిత ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సంతోష కుమార్ అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల లేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ధీరవనిత ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల రజక సంఘం అధ్యక్షులు పరికరాల వాసు అన్నారు. గురువారం ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, సొసైటీ మాజీ చైర్మన్ ఏ.రవీందర్, సొసైటీ డైరెక్టర్లు రేవూరి, జైపాల్ రెడ్డి రాజేందర్,బరుపట్ల కిరీటి, పెరుమాండ్ల శ్రీనివాస్, చిమ్మని దేవరాజ్ పాల్గొన్నారు.

ధర్మసాగర్ : వీరనారి చాకలి ఐలమ్మ 129 జయంతిని రజక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద, రజకసంఘం కులసంఘ పెద్ద గాజా కుమారస్వామి, పెద్దపెండ్యాల లో మడేల్లయ్యా రజిక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మొగిలిచర్ల సురేందర్, మర్రి కుక్కల నరేందర్, నేరెళ్ల అనిల్, తాడూరు యాకయ్య, బంగాళాపల్లి రమేష్, నేరెళ్ల సంపత్, నేరెళ్ల రవి,నేరెళ్ల యాదగిరి, గాజా కుమారస్వామి, జాలియాపు శ్రీనివాస్, గాజా పెద్ద వెంకటేష్, గాజ చిన్న వెంకటేష్, కొలిపాక రాజేష్, సభ్యులు నేరేళ్ల శేఖర్, వంగలపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండలం కేంద్రం బస్టాండ్ కూడలి వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి ఐలమ్మ 129వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి రాజకుమార్, అంచనగిరి నరసింహులు, అంచనగిరి రవి, తంగళ్ళపల్లి భద్రయ్య, కుమారస్వామి, బోనగిరి ఐలయ్య, భువనగిరి కుమారస్వామి, బోనగిరి శ్రీను, గూడెపు తిరుపతి, అంచనగిరి వెంకటరమణ, బోనగిరి వెంకటేశ్వర్లు బోనగిరి రాకేష్, తంగళ్ళపల్లి సంపత్, రమేష్ పాల్గొన్నారు.

కుల, మతాంతర వివాహితులకు అండగా నిలవాలి

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్

నవతెలంగాణ-సయాంనగర్



కుల, మతాంతర వివాహాలు చేసుకున్న వారిని ప్రభుత్వం ఆదుకుని అండగానిలవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ కోరారు. గురువారం హనుమకొండ రాంనగర్‌లోని సంఘం జిల్లా కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరు గంటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంపత్ మాట్లాడుతూ ఈనెల 29న ఆదివారం హైదరాబాద్‌లో జరగనున్న కుల, మతాంతర వివాహితుల వేదిక రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శాస్త్రవిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్నా, మహిళలు సైతం రాకెట్లు, విమానాలు నడుపుతున్న ఆధునిక యుగం లో నేటికీ సమాజంలో కులాలు, మతాలు అంతరాలు సృష్టిస్తున్నాయని ఆవేదనవ్యక్తం చేశారు. రాష్ట్రంలో కులాంతర వివాహాలు చేసుకుంటే అనేక కుల దురంకారహత్యలు జరిగాయని, గ్రామ బహిష్కరణలు, జరిమానాలు, వేధింపులు అనేకం చోటుచేసుకుంటు న్నాయన్నారు. మతం పేరుతో కూడా నేడు ఇష్టపడి పెళ్లి చేసుకున్న జంటలను విడదీస్తూ వారికి ఆశ్ర యం కల్పించకుండా దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. అలాంటి వారికి ప్రభుత్వం అండగా నిలిచి కుల, మతాంతర వివాహాలు చేసుకున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కేవీపీఎస్ పోరాటాల ఫలితంగా ప్రభుత్వం జీవో నెం. 12ను విడుదల చేసి నేడు రూ.2.50 లక్షలు పరిహారం ప్రకటించి బడ్జెట్ లేదనే సాకుతో వారికి చేయాతనందించడం లేదని విమర్శించారు. కుల, మతాంతర వివాహాలు చేసుకున్న వారికి తక్షణమే రూ.10 లక్షలు పరిహారం అందించి రక్షణ కల్పించాలని, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో విద్యా, వైద్యంలో రాయితీలు కల్పించాలని కోరారు.కులమతాంతర వి వాహాలతో సామాజిక అసమానతలు తొలగి సమసమాజ స్థాపన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజల బాగుకోరుకునే ప్రభుత్వాలు కులమతాంతర వివాహితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు.

ఈనెల 29న హైదరాబాదులో వారి సమస్యలపై సదస్సు నిర్వహించి ప్రభుత్వంతో చర్చించి, సమస్యల సాధన కోసం కేవీపీఎస్ ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుందని హనుమకొండ జిల్లా నుండి కుల, మతాంతర వివాహితులను ఆ సదస్సుకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఆ పోరాటాలకు సమాజంలోని అన్నివర్గాల ప్రజలు, మేధావులు మద్దతు ఇవ్వాలని కోరారు.

ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, సహాయ కార్యదర్శులు గబ్బెట రాంకుమార్, గడ్డం అశోక్, జిల్లా నాయకులు, దామెర రాజు, వేల్పుల రవి, శీలం శ్రీను, రేణికుంట్ల చందర్, అంబాల రవీందర్, రామంచ సారంగపాణి, దాసరి నరేష్, కుల,మతాంతర సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఇస్లావత్ రవీందర్ పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను కేంద్రం వెంటనే రద్దు చేయాలి : సీఐటీయూ

- లేబర్ కోడ్ ప్రతుల దహనం చేసిన కార్మికులు

నవతెలంగాణ-హసన్‌పర్తి



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పుల్ల అశోక్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆ జీవో కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా పుల్ల అశోక్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 2019లో వేతనాలకోడ్, 2020లో ఐఆర్ కోడ్, ఓఎస్‌హెచ్ కోడ్, సామాజిక భద్రతాకోడ్ మొత్తం నాలుగు లేబర్‌కోడ్‌లను పార్లమెంట్‌లో ఆమోదించిందని వాటిని వెంటనే రద్దుచేయాలని అన్నారు. గతంలో ఉన్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. నాలుగు లేబర్‌కోడ్‌లను తెచ్చిబీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను విదేశీ,స్వదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టడంతో కార్మిక వర్గానికి తీవ్రనష్టం వాటిల్లిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా యాజమాన్యాలకు కొమ్ముకాసిందని తెలిపారు.

గత నాలుగేళ్లుగా ఈ లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని రెండుసార్లు దేశవ్యాప్త సమ్మెలు సమరశీల ఉద్యమాలు జరిగినప్పటికీ బిజెపి ప్రభుత్వం లెక్కచేయలేదని వారు విమర్శించారు.కేంద్ర,రాష్ట్ర కార్మిక మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహించబడుతున్న ధ్రువీకరణ వ్యవస్థ తొలగించబడి, ట్రేడ్ యూనియన్ నమోదును నిర్వహించడం చాలా కష్టమన్నారు. 300 కంటే తక్కువ కార్మికులు పనిచేసే పరిశ్రమలకు స్టాండింగ్ ఆర్డర్స్ వర్తించవని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కమిటీ సభ్యులు కనకస్వామి,బాబు, రాజు, రాజయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఎమ్మెల్యే నాయిని పరామర్శ

నవతెలంగాణ-సుబేదారి



అనారోగ్యంతో ఉన్న పలువురిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పరామర్శించారు. గురు వారం హంటర్ రోడ్డులోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ కార్పొరేటర్ మిరియల్‌కార్ దేవేందర్‌ను, 62వ డివిజన్ సోమిడికి చెందిన కాగితపు సారంగపాణిలను ఎమ్మెల్యే పరామర్శించారు. ప్రస్తుత వారి ఆరోగ్య పరిస్థితి పట్ల వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం బాలసముద్రంలోని ప్రమోద దవాఖానలో చికిత్స తీసుకుంటున్న కాజిపేట సోమిడి కీ చెందిన నాగపూరి లలితనుపరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ జక్కుల రమ, రవీందర్ యాదవ్, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ కన్వీనర్ ఎంపి.ఆనంద్, నలబొల సతీష్, రంగు సుధీర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల రాజ్యాధికారం కోసం ఉద్యమం ఉధృతం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



బీసీల రాజ్యాధికారం కోసం క్షేత్రస్థాయిలో ఉద్యమం చేస్తామని తెలంగాణ ఉద్యమ తరహాలోనే రాజ్యాధికారం కోసం బీసీల తిరుగుబాటు చేస్తామని తెలిపారు. గురువారం హనుమకొండ హరిత హోటల్‌లో జరిగిన బీసీల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాసు సురేష్ మాట్లాడుతూ ఆర్.కృష్ణయ్య రాజీనామాను స్వాగతిస్తున్నామని క్షేత్రస్థాయిలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని వరంగల్‌లో త్వరలోనే భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీల హక్కులను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడిచినప్పటికీ, ఆ డిక్లరేషన్ అమలు చేయకపోవడం బీసీలకు తీవ్ర నిరాశను కలిగించిందని సురేష్ వ్యాఖ్యానించారు. బీసీలు సంఘటితంగా ఉంటే తప్పకుండా రాజ్యాధికారాన్ని సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

బీసీల హక్కుల కోసం పోస్ట్ గార్డ్ ఉద్యమాలు, నిరాహార దీక్షలు, ర్యాలీలు, మహాధర్నాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని దాసు సురేష్ వెల్లడించారు. తెలంగాణ ఉద్యమానికి కేంద్రబిందువైన వరంగల్ నుంచేఈ ఉద్యమాన్ని ప్రారంభించి, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామాల్లో కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉద్యమ సంఘాలను సమీకరిస్తూ బీసీ ఉద్యమాన్ని తీవ్రతరం చేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు శ్యామ్, తిరునగిరి శేషు, రవీందర్‌రాజు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

నవతెలంగాణ-దామెర

అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు డివైడర్ ఎక్కిన సంఘటన జాతీయ రహదారిపై జరిగింది. డిస్నీల్యాండ్ స్కూల్ దర్గా మధ్యలో 163 జాతీయ రహదారిపై భూపాలపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హనుమకొండ నుండి కాళేశ్వరం వెళుతున్న క్రమంలో అదుపుతప్పి డివైడర్‌పైకి ఎక్కింది. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

సురక్షిత మంచినీటిని అందించాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-గణపురం

గ్రామాలలో సురక్షితమైన మంచినీటిని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. గురువారం కేటీపీపీ సమావేశపు హాలులో మిషన్ భగీరథ, ఇంట్రా, పంచాయతీరాజ్ అధికారులతో కలిసి నిర్వహించిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణా తరగతుల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గణపురం, భూపాలపల్లి మండలాల్లో ఎంపిక చేసిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పంచాయతీల్లో 365 రోజులు విశిష్ట సేవలు అందిస్తున్నారని తెలిపారు. మంచినీటి సమస్య పరిష్కారానికి ఆర్థికపరమైన సమస్యలు వస్తే తన దృష్టికి తేవాలని తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. మంచినీటి సమస్య రాకుండా సరఫరా చేసే బాధ్యతను గ్రామ మంచినీటి సహాయకులు తీసుకోవాలని తెలిపారు. మీ సమస్యలను ఆర్థిక సమస్యలను తీర్చే బాధ్యత తనదేనని అన్నారు. ప్రతి నెల వేతనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రతి నెలా 1, 11, 21 తేదీలలో మంచినీటి ట్యాంకులు. పరిశుభ్రం చేయాలని, పరిశుభ్రం చేసిన వివరాలను రిజిస్టర్లు లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. త్వరలో బతుకమ్మ సంబరాలు వస్తున్నాయని బతుకమ్మ నిమజ్జనంకు వీలుగా ఘాట్లను, విద్యుత్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రోడ్ల నిర్మాణం వల్ల అక్కడక్కడా పైపు లైన్లు దెబ్బతింటున్నాయని, తద్వారా లీకేజీలు ఏర్పడి నీళ్ల కలుషితమై అలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మంచినీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఎక్కడైనా మంచినీటి సమస్య ఉంటే పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీఓ,పంచాయతీ ప్రత్యేక అధికారుల ద్వారా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం మంచినీటి పరీక్షలు నిర్వహణ తీరును పరిశీలించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి డీపీఓ నారాయరణరావు, మిషన్ భగీరథ ఎస్ ఈ మల్లేష్, ఇంట్రా ఈ ఈ నళిని, భగీరథ ఈ ఈ మణిక్యాల రావు, గణపురం, భూపాలపలి ఎంపీడీఓలు భాస్కర్, ఇక్బాల్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

మండలంలోని గొల్లపెల్లి గ్రామంలో జీఎస్‌రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఆరోగ్య స్థితిగతులపై వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గ్రామంలోని 200 మందికి డాక్టర్లు, సిబ్బంది కంటి పరీక్షలు, బీపీ, షుగర్, ఈసీజీ, బ్లడ్ శాంపిల్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. నాయకులు తాళ్లపెల్లి భాస్కర్ రావు, వైద్య సిబ్బంది,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

'ఎంజీఎం'లో ఘనంగా 'ఫ్లవర్స్ డే'



నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధి ఎంజీఎం హైస్కూల్‌లో ఫ్లవర్స్ డే వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయినిలు ప్రకృతిలోని వివిధ రకాల పువ్వులను సేకరించి వాటి ఆకృతులను, రంగులను తెలియజేస్తూ నిజజీవితంలో మానవాళికి వాటి ప్రాధాన్యతను వివరించారు. ప్రైమరీ విద్యార్థుల వేషధారణ, నృత్య ప్రదర్శనలు, తదితర కార్యక్రమాలు ఆద్యంతం కన్నుల పండుగగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ చైతన్యంతో నేటి సమాజంలో విద్యార్థులు అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ పాల్గొని ఉపాధ్యాయినిలు రేవతి, ఝాన్సీ, హీనా, లక్ష్మి స్వర్ణలత, శ్వేత, కాశేశ్వరి, దివ్య వనజను అభినందించారు.

మహాదేవపూర్ ఎంఈఓగా శంకరయ్య



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన దడిగల శంకరయ్య మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు డి శంకరయ్యను మహదేవపూర్ మండల విద్యాధికారిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరవు జారీ చేసింది. ఈమేరకు ఆయన మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు. మండలంలోని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందలు తెలిపారు.

సీఎం చిత్రపటానికి పాలభిషేకం



నవతెలంగాణ-చిట్యాల

చేనేత కార్మికుల రుణమాఫీపై హర్షం వ్యక్తం చేస్తూ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మండలంలోని చల్లగిరిగ గ్రామంలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి చేనేత కార్మికులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కమిటీ సభ్యులు మెరుగు సంపత్ కుమార్, మెరుగు సమ్మయ్య, సామల రాజేందర్ శ్రీనివాస్, దుబాసి నరసయ్య, సదయ్య రమేష్, ఊరుగొండ రవి, రమేష్, అంకం స్వామి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాకు తరలిన కేటీపీపీ ఆర్టిజన్ కార్మికులు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఆర్టిజన్ కార్మికుల క్రమబద్దీకరణ(కన్వర్షన్) కోసం గురువారం టీజీ.ఎస్‌పిడిసిఎల్ మింట్ కాంపౌండ్ హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. టీవీఏసీ జేఏసీ వారు తలపెట్టిన ధర్నాకు యూనియన్‌లకతీతంగా కేటీపీపీ ఆర్టిజన్ కార్మికులు 200మందికి పైగా తరలివెళ్లారు. ఎన్నో సంవత్సరాల నుండి ఆర్టిజన్ కార్మికులు సమస్యలు పరిష్కారం రావడంలేదని, దీంతో జేఏసీగా ఏర్పడి ధర్నాకు తరలి వెళ్లినట్లు కార్మికులు తెలిపారు.

పారిశుధ్యంపై ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలి

జీపీ కార్మికులకు సేఫ్టీ కిట్స్ అందజేసిన డీఎల్పీఓ విరభద్రయ్య



నవతెలంగాణ-మల్హర్‌రావు

గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు భూపాలపల్లి డిఎల్పీఓ విరభద్రయ్య ఆదేశించారు. గురువారం మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామపంచాయతీ పరిధిలో మండల ఎంపిడిఓ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ కు సేఫ్టీ కిట్స్ ఒక్కొక్కరికి కొబ్బరి నూనె డబ్బా, రెండు సోప్ లు, బెల్లంను డీఎల్పీఓ,ఎంపీడీఓలు అందజేసి మాట్లాడారు. షెడ్యూల్ ప్రకారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు పంచాయతీ కార్యదర్శి రాజు యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. పారిశుధ్య సిబ్బందికి ప్రతినెల సేఫ్టీ కిట్స్ పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల కార్యదర్శులు, తాడిచర్ల పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తి







ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

వీరనారి చిట్యాల ఐలమ్మ జీవితం మనందరికి స్ఫూర్తి అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆవిష్కరించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాం రాజుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, స్వాతంత్ర్య సమరయోధురాలిగా ఆమె నిలిచారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చిట్యాల ఐలమ్మ ప్రస్థానం శక్తివంతమైన అధ్యాయమని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం అహర్నిశలు పోరాడారని, భూస్వామ్యానికి వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటంలో ఆమె దార్శనిక నాయకత్వం అందరినీ ఆదర్శప్రాయంగా నిలిచేలా చేసిందని అన్నారు. ఐలమ్మ ధైర్యం, త్యాగం, సంకల్పం ఈ తరం యువతకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐలమ్మ త్యాగానికి గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ కోటి మహిళా కళాశాలకు ఐలమ్మ పేరున నామకరణం చేసినట్లు తెలిపారు. ఐలమ్మ మనుమరాలు శ్వేతను రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలుగా నియమించినట్లు తెలిపారు. ఐలమ్మ ఆశయాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మమాట్లాడుతూ ఐలమ్మ నేటి తరాలకు ఆదర్శంగాను, మహిళలకు రోల్ మోడల్‌గా నిలిచారని అన్నారు. ఐలమ్మ ఆశయాలను పాటిస్తూ మనందరం ఆదర్శంగా నిలవాలని సూచించారు. వివిధ కుల సంఘాల నాయకులు ఐలమ్మ సేవలను కొనియాడారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి బీసీ సంక్షేమ అధికారి శైలజ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

భూపాలపల్లి టౌన్ : పెత్తందారులకు దోపిడీదారులకు ఎదురెళ్లి పోరాడిన చిట్యాల ఐలమ్మ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర భూపాలపల్లి రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై, ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, జిల్లా పరిషత్ కార్య నిర్వహణ అధికారి విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ సెగ్గం వెంకట్రాణి, కౌన్సిలర్ లు శిరుప అనిల్, దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య, ఖ్యాతరాజు సాంబమూర్తి, పైడిపల్లి రమేష్, రజక సంఘం నాయకులు కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

భూపాలపల్లి : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి అయిలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపిఎస్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఎస్పీ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. తెలంగాణ బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీకగా నిలిచారన్నారు. ఐలమ్మ ధైర్య సాహసాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తి దాయకమని కొనియాడారు. ఓఎస్‌డి బోనాల కిషన్, భూపాలపల్లి కాటారం, వర్టికల్ డిఎస్పీలు సంపత్ రావు, రాం మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, జిల్లా పరిధి సీఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మైలారంలో ఐలమ్మ జయంతి

గణపురం : మండలంలోని మైలారం గ్రామంలో చిట్యాల ఐలమ్మ 129 వ జయంతిని గురువారం మైలారం గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మైలారం గ్రామంలోని పెద్దలు పుర ప్రముఖులు గ్రామస్తులు, యూత్ నాయకులు హాజరై ఐలమ్మ పోరాటాలను స్మరించుకున్నారు. మాజీ జెడ్పీటీసీ ముత్యాల రాజయ్య మాజీ సర్పంచ్ విజయ సమ్మయ్య. కాంగ్రెస్ నాయకులు దౌడు రమేష్. మైలారం గ్రామం రజక సంఘం అధ్యక్షులు గోప రాజు భద్రయ్య, ప్రధాన కార్యదర్శి గోపరాజు కుమార్, స్వామి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

టేకుమట్ల : వీర వనిత నిజాం రజాకార్ల మీద తిరుగుబాటు చేసిన చిట్యాల ఐలమ్మ జయంతిని మండల కేంద్రంలో గురువారం రజక సంక్షేమ సంఘం నాయకులు నిమ్మల స్వామి, వైనాల రవీందర్, చెలి కాని శంకర్, జంగంపల్లి సారయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘం నాయకులు రమేష్, ఓదెలు, రాజు, సదయ్య, రాజయ్య తిరుపతి, దేవేందర్, సీపీఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి రేనుకుంట్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

















జూనియర్ కళాశాలలో...

మల్హర్‌రావు : మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతిని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం విజయ దేవి మాట్లాడారు.ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఏదైనా సమస్య వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు.ఈ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం రవీందర్, అధ్యాపకులు నరేందర్, ప్రవీణ్, కరుణాకర్, స్వరూపరాణి, నరేష్, జైపాల్, రవి, ఉమామహేశ్వరి, ఆఫీస్ సిబ్బంది రాములు, రవి, కిరణ్, షబ్బీర్ పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దుంద్రా రమేష్ ఆధ్వర్యంలో గురువారం చిట్యాల ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపల్ సిహెచ్ ప్రసాద్ అధ్యాపకులు అబ్దుల్ గని రమేష్ మాట్లాడుతూ ఐలమ్మ స్ఫూర్తితో విద్యార్థులు హక్కులు సాధించుకోవాలని అన్నారు. అధ్యాపకులు సమ్మయ్య సదాశివ్, సదానందం, సంధ్య, శ్వేత రమాదేవి, పిన్నయ్య పోచయ్య, శైలజ, నాగలక్ష్మి, బోధనేతర సిబ్బంది లక్ష్మణ్, రాజయ్య పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం"

మహదేవపూర్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహాదేవపూర్ తెలుగుశాఖ అధ్యాపకులు శాఖమూరి రవీందర్ ఆధ్వర్యంలో గురువారం చిట్యాల ఐలమ్మ 129 జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఐలమ్మ పోరాటాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో జరిగే అన్యాయాలకు, అక్రమాలకు ఎదిరించి పోరాడాలని అన్నారు. కళాశాల అధ్యాపకులు, రమేష్ వేముల, డాక్టర్ రాజు, డాక్టర్ మాధవి, పరశురాములు డాక్టర్ రజిత మున్నయ్య రవీందర్, మాధురి, రమ్య పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ జీవితం అందరికి స్ఫూర్తి

మల్హర్‌రావు : తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని రజక సంఘం నాయకులు అన్నారు. ఐలమ్మ 129వ జయంతి వేడుకలు పురస్కరించుకుని గురువారం మండల కేంద్రమైన తాడిచెర్లలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ తరం యువతకు ప్రేరణగా ఐలమ్మ పోరాటాలు నిలుస్తాయన్నారు. ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. పైడాకుల సమ్మయ్య, కిరణ్, లక్ష్మయ్య, రాజేశం, రాచర్ల చందు, రాకెష్, చింటు పాల్గొన్నారు.

నేటితరం మహిళలకు స్ఫూర్తిదాయకం

- **మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

వీరనారి చిట్యాల ఐలమ్మ నేటితరం మహిళలకు స్ఫూర్తిదాయకం అని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఐలమ్మ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... సాధా రణ నిరుపేద కుటుంబంలో పుట్టిన వీరనారి ఐలమ్మ అభ్యుదయభావజాలంతో పెరిగిందని అన్నారు. తెలంగాణ ప్రాం తానికి ప్రత్యేకమైన చరిత్ర ఉందని పరకాల రెండవ జలియన్‌వాలాబాగ్ మిగిలిందని అన్నా రు. చాకలి ఐలమ్మ విస్నూర్ దేశ్ముఖ్ దురాగతాలను ఎదుర్కొని పోరాటం చేసి లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని ఐలమ్మ సేవలను కొనియా డారు. మహిళలపై జరుగుతున్న లైంగికదాడులను ఐలమ్మ స్ఫూర్తితో ప్రతిఘటించాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని విద్యా, వైద్యం రాజకీయ రంగాల్లో నారీ శక్తి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి, వైస్ చైర్మన్ మాడ హరీష్ రెడ్డి, కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను వేధిస్తున్నారు

- **జీఎం కార్యాలయం ఎదుట**

సీఐటీయూ ధర్నా



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కంపేటి రాజయ్య, జిల్లా అధ్యక్షులు బందు సాయిలు మాట్లాడుతూ బుధవారం బంగ్లాస్ ఏరియాలో విధులు నిర్వహించిన నలుగురు కాంట్రాక్ట్ కార్మికులను విధులు నిర్వహించలేదని నింద మోపి సింగరేణి ఈఈ బాల్ రాజ్ ఆబ్సెంట్ వేసి ఇంటికి పంపడమే కాకుండా, గురువారం కూడా విధుల్లోకి తీసుకోకుండా కాంట్రాక్టర్‌కు, సూపర్వైజర్‌కు ఆదేశాలు జారీ చేశారని వివరించారు. ఇలా నిత్యం కాంట్రాక్ట్ కార్మికులను అన్ని అడ్డాలలో వేధింపులకు గురి చేస్తున్నారని, కార్మికుల బంధువులు చనిపోయిన, అనారోగ్యం పాలైన ఆబ్సెంట్ అయితే వారి జీతాల నుండి పెనాల్టీ ల పేరుతో విపరీతంగా కట్ చేస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతినెల 7వ తేదీ లోపు జీతాలు చెల్లించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ భూపాలపల్లి ఏరియాలో అమలు కావడం లేదని అన్నారు. కనీసం జీతం చిట్టీలు కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. వెంటనే జీఎం జోక్యం చేసుకొని నలుగురు కార్మికులను విధులకు తీసుకోవాలని, ప్రతినెలా ఏడో తారీఖు లోపు జీతాలు ఇచ్చేలా చొరవ తీసుకోవాలని, జీతం చిట్టిలు ఇవ్వాలని, పెనాల్టీలు రద్దు చేయాలని, మెడికల్ పేరుతో కార్మికులను వేధించరాదని, కార్మికులపై పని భారం మోపి, మానసిక ఒత్తిడికి గురి చేయవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్రాంతి రమేష్ ,బిక్షపతి, లక్ష్మి., రమేష్, శంకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో టీచర్ మృతి

- **అంబటిపెల్లి గ్రామం**

మేడిగడ్డలో విషాదఛాయలు



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి మేడిగడ్డ గ్రామానికి చెందిన నారం రామచంద్రం(50) గురువారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో సంవత్సరాలుగా ప్రైవేటుగా హిందీ టీచర్‌గా విద్యను బోధించి ఎంతోమందిని యువకులకు ఆదర్శంగా నిలిచారు. కొన్ని నెలల క్రితం గురుకులంలో హిందీ పండిట్‌గా ఉద్యోగం సాధించి మేడిగడ్డలో మంచి పేరు సంపాదించుకున్న నారం రామచంద్రం మృతిచెందారు. ఆయన మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఉద్యోగం రావడంతో ఈనెల 15వ తేదీన కాటారం గురుకుల పాఠశాలలో పదవీ బాధ్యతలు చేపట్టినట్టు తెలిపారు.

రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూమ్ : జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రపంచ వ్యాప్తంగా, అనేక మంది ప్రజలు నాన్ కమ్యూనికబుల్ డిసీసెస్ అసంక్రమిత వ్యాధులు) వల్ల ప్రభావితమవుతున్నారని అలాంటి వారు మానసికంగా కృంగిపోకుండా అవగాహన కల్పనకు రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి మధుసూదన్ ఆధ్వర్యంలో వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పి సిబ్బంది, ఎంసీడీ సూపర్వైజర్లతో ఎన్సీడీ, కోఆర్డినేటర్ డాక్టర్ సత్యేంద్రనాథ్ సమావేశం నిర్వహించారు. అధిక రక్తపోటు, మధుమేహం నివారణ చర్యలు, జీవన విధానంపై వివరించారు. అనంతరం అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మానసికంగా కృంగుబాటుకు గురయ్యే వ్యక్తులు 14416 నంబర్‌కు కాల్ చేయాలన్నారు. మానసిక నిపుణులు ఉచితంగా అవగాహన కల్పిస్తారని అన్నారు. చిన్న చిన్న కారణాలకు మానసికంగా కృంగి పోయి ఆత్మహత్య లకు పాల్పడొద్దని సూచించారు. నాన్ కమ్యూనికబుల్ డిసీసెస్ నివారణలో పొగాకు వ్యతిరేక పోరాటాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఉప వైద్యాధికారి డా కొమురయ్య, అధికారి డాక్టర్ రవి రాథోడ్, వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పి సిబ్బంది, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

షరతుల్లేకుండా బోనస్ ఇవ్వాలి : సీఐటీయూ

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి కాంట్రాక్ట్ సెక్యూరిటీగార్డులకు ఎటువంటి షరతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.5వేలు నేరుగా వారి అకౌంట్‌లో జమ చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (సీఐటీయూ) భూపాలపల్లి బ్రాంచ్ నాయకులు క్రాంతి డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ రవికి వినతిపత్రం అందించారు. దసరా పండుగ లోపు పర్మినెంట్ కార్మికుల మాదిరిగా కాంట్రాక్ట్ సెక్యూరిటీ సిబ్బంది మెన్ ఆన్‌రోల్‌లో ఉన్నవారికి కూడా రూ.5 వేలు చెల్లించాలని కోరారు. లాభాలు ఇస్తామని ప్రకటించిన మాట వాస్తవమే అయినా కాంట్రాక్టర్లు మారినా, కాంట్రాక్టర్లు ఇవ్వాల్సి వచ్చినా యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచి సకాలంలో కాంట్రాక్ట్ కార్మికులకు పండగ లోపు చెల్లించాలని, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది కొరత ఉందని, ఇంకా కొంతమంది నియమించుకొని, మిగతా వారిపై ఒత్తిడి లేకుండా చూడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కుమార స్వామి, శరత్ బాబు, రాజు తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్మికుల సేవలు అభినందనీయం

● అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అహర్నిశలు కృషిచేస్తున్న పంచాయతీ కార్మికుల సేవలు అభినందనీయమని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఆవుల రాములు ఆధ్వర్యంలో జీపీ కార్మికులకు పాలకుర్తి ప్రధాన వైద్యాధికారి సిద్ధార్థ రెడ్డి, వైద్యాధికారి స్ఫూర్తి స్పందనలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ పిడి, మండల ప్రత్యేక అధికారి వసంతతో కలిసి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు నిత్యం శ్రమిస్తున్న పంచాయతీ కార్మికుల ఆరోగ్యాలు బాగుండాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పిస్తూనే గ్రామపంచాయతీలను పరిశుభ్రంగా ఉండేందుకు మరింత కష్టపడాలని సూచించారు. గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డులు ఉండే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశించడంతో గుర్తింపు కార్డులను అందజేశామని తెలిపారు. శానిటేషన్ కిట్లు, సబ్బులు, నూనె తోపాటు దుస్తులు, ప్రమాద బీమ పత్రాలను అందజేశామని వివరించారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి వరకు నిర్వహించే స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కేంద్రంలో గల టూరిజం ప్యాకేజీల నిర్మించిన కళ్యాణ మండపం, సోమనాథుని స్మృతి వనాన్ని సందర్శించి పరిశీలించారు. పర్యాటక పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గ్రంథాలయాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

గ్రంథాలయాలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రంథాలయ సిబ్బంది అదనపుకలెక్టర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవీందర్, ఏపీవో అంబాల మంజుల, సీనియర్ అసిస్టెంట్ రాజగోపాల్, సిహెచ్ఓ రమణమ్మ పీహెచ్ఎం లిల్లీ దేబోరా, హెచ్ వి ఇంద్రాణి, హెచ్ఈఓ శ్రీనివాస్, హెల్త్అసిస్టెంట్లు వేణు, ఏలేందర్ ఏఎన్ఎం స్రవంతి, గ్రంథ పాలకుడు కృష్ణ, సిబ్బంది కమ్మగాని శ్రావణ్ లతోపాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సోమేశ్వర ఆలయంలో ప్రధాన న్యాయమూర్తి పూజలు

నవతెలంగాణ-పాలకుర్తి



శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం జనగామ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మసురేఖ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి దంపతులకు అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్‌బాబు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు, డివిఆర్‌శర్మఅనిల్ కుమార్, నాగరాజు, ఎస్సై సాయి ప్రసన్నకుమార్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజుల్లో బాధితులకు ఇళ్లు కేటాయించాలి

నవతెలంగాణ-పాలకుర్తి



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నుండి ఖాళీ చేయించిన బాధితులకు అధికారులు మూడు రోజుల్లో కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని బిజెపి రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని తొర్రూరులో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసముంటున్న పేదలను రెవెన్యూ అధికారులు, పోలీసులు తమ సిబ్బందితో ఖాళీ చేయించడాన్ని ఆయన ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను బాధితులకు కేటాయించకుంటే బాధితులతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దుంపల సంపత్, జిల్లా నాయకులు భాగాల నవీన్ రెడ్డి, సమ్మయ్య చారి, కొడిశాల యాదగిరి, పెనుగొండ సోమేశ్వర్, గోనె అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

వాగ్వివాదానికి దిగిన గ్రామస్తులు

మండలంలోని తొర్రూరులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న వారిని అధికారులు ఖాళీ చేయించడంతో గురువారం బిజెపి రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి సమస్యలను తెలుసుకునేందుకు వచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉన్న వారిని రెచ్చగొట్టి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పైకి రెచ్చగొట్టాడని గ్రామస్తులు ఆరోపించారు. వివరాలు తెలుసుకునేందుకు వచ్చే నాయకులు పేదల మధ్య గొడవలు సృష్టిస్తూ రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. రామ్మోహన్ రెడ్డి రెచ్చగొట్టడం వల్ల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉంటున్న లబ్ధిదారులు దాడులు చేసి కొట్టారని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు తెలిపారు. దాడుల్లో ఓ మహిళకు గాయాలైనట్లు వివరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల బాధితులనుపరామర్శించి తిరిగి వెళ్ళుతుండగా మహిళలు గ్రామస్తులు రామ్మోహన్ రెడ్డిని నిలదీశారు. గొడవలకు ఎందుకు ఆజ్యం పోస్తున్నారని చుట్టుముట్టారు. సమస్య పరిష్కారానికి కృషి చేయాలి తప్ప పేదలను రెచ్చగొట్టడం సమంజసమా అని ప్రశ్నించారు. అర్హులైన పేదలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారని, ఎలాంటి వివరాలు తెలుసుకోకుండా అనరులకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని అడగడం ఏమిటని ప్రశ్నించారు.

గ్రామస్తులు మహిళలు రామ్మోహన్ రెడ్డిని ప్రశ్నించి నిలదీయడంతో సమాధానం దాటవేసుకుంటూ వెళ్లిపోయారు.

నల్ల బ్యాడ్జీలతో పంచాయతీ కార్యదర్శుల నిరసన

నవతెలంగాణ-పాలకుర్తి



నల్లగొండ జిల్లాలో ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులపై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు యుగేందర్ డిమాండ్ చేశారు. ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో రాములు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మహేష్, శిరీష, శ్రీకాంత్, మోహన్, మంజుల, చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్, వెంకట్ లతో పాటు పంచాయతీ కార్యదర్శుల పాల్గొన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్ : నల్లగొండ జిల్లాలో పంచాయితీ కార్యదర్శులను ఉద్యోగం నుంచి తొలగింపుకు నిరసనగా గురువారం చిల్పూరు, స్టేషన్ ఘనపూర్, రఘునాథపల్లి మండలాల పంచాయితీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీరంగారెడ్డి, లింగయ్య, సంతోష్, శ్రీకాంత్, అజీజ్ పాషా, శశికుమార్, నరేష్, రాంబాబు, బాబు, స్నేహ, హరి ప్రసాద్, తిరుమల్, జేసుమణి, భవాని, శారద, అశోక్ , అనురాధ, విమల, అశ్విని, సత్యం, వెంకటరమణ, శ్రీనివాస్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : నల్గొండ జిల్లా కార్యదర్శులకు మద్దతుగా వారికి సంఘీభావం తెలుపుతూ రాష్ట్ర కమిటీ తరపున ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు నల్ల బ్యాడ్జి ధరించి. పంచాయతీ కార్యదర్శులు విధులకు హాజరైనారు .నల్గొండ జిల్లాలో ఎంపీడీవోపై, పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటూ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని తిరిగి వారిని వీధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మండలం ప్రెసిడెంట్ నరసింహ చారి, జనరల్ సెక్రటరీ భానుచందర్ , ఇతర కార్యదర్శులు పాల్గొన్నారు.

తరిగొప్పుల : నల్గొండ జిల్లాలో పంచాయతీ కార్యదర్శిల కి మద్దతుగా వారికి సంఘీభావం తెలుపుతూ టిపిఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం నల్ల బ్యాడ్జి లని ధరించి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల కార్యదర్శులు విధులకు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా టి పి ఎస్ ఎఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఆమనగంటి మహేందర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఎంపీడీవో , పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటూ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూక్య రాజేందర్, భూక్య లింగం, భాగ్యలక్ష్మి కంకటి రవీందర్, మమత, మాధవి, హరిత, రత్నరాజు, రాజశేఖర్, దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మదగిన తెలుగు దినపత్రిక
4
జనగామ
శుక్రవారం | సెప్టెంబర్ 27, 2024 | www.navatelangana.com

ప్రతీ ఇంటికి మంచినీటిని అందించాలి : డీపీవో స్వరూపరాణి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



గ్రామంలో ప్రతీ ఇంటికి మంచినీటిని అందించాలని జిల్లా పంచాయితీ అధికారి స్వరూపరాణి అన్నారు. గురువారం మిషన్ భగీరథ ఆధ్వర్యంలో మంచినీటి గ్రామ సహాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ప్రమాదభీమా, గుర్తింపు కార్డులు అందించారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలలో భాగంగా పంచాయితీ కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుద్య కార్మికుల భద్రతేలక్ష్యంగాప్రభుత్వం పోస్టల్ ద్వారా ఒక్కో కార్మికుడికి రూ.15లక్షల ప్రమాధ భీమా సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో 1209 మంది పారిశుద్య కార్మికులకు ప్రమాద భీమా సౌకర్యం, గుర్తింపు కార్డులు కలెక్టర్ ఆదేశానుసారం అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన మంచినీరు అందించి, మన్ననలు పొందాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ విజయశ్రీ, ఎంపీఓ నర్సింగరావు, పంచాయితీ కార్యదర్శి చుక్క లింగయ్య, పంచాయితీ సిబ్బంది, పారిశుద్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

పోరాట స్ఫూర్తికి ప్రతీక వీరనారి ఐలమ్మ

















నవ తెలంగాణ-జనగామ కలెక్టరేట్

పోరాట స్ఫూర్తికి ప్రతీక వీరనారి ఐలమ్మ అని ఆమె పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని జనగామ శాసనసభ్యులు రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా కలెక్టరేట్లోని ప్రధాన సమావేశ మందిరంలో గురువారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఐలమ్మను స్మరించుకోవాలన్నారు. భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం వరకుఐలమ్మ చేసిన కృషి మనకు ఆదర్శమన్నారు. తెలంగాణ ధిక్కార స్వరానికి నిలువుటద్దం, మహిళ లోకానికి స్ఫూర్తి ప్రదాత, వీరవనిత ఐలమ్మ జీవిత చరిత్రను అన్నీ తరగతుల పాఠ్యాంశంలో చేర్చాలన్నారు. ఆమె చేసిన పోరాటాల పైన విరివిగా ప్రచారం జరగాలన్నారు. భూమి తనదేనని, పండించిన పంట తనదేనని అంటూ మాటల్ని తుటాగామలచి ఆనాటి దొరలతో పోరాడిన తెలంగాణ విప్లవాగ్ని వీరనారి ఐలమ్మ అని కొనియాడారు.

ఈ సందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ తొలి భూ పోరాటం, తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ ప్రతీ ఒక్కరికి స్ఫూర్తి దాయాకమన్నారు. రజాకార్ల అరాచకాలకు ఎదురు తిరిగిన ఐలమ్మ ప్రతీ మహిళ కి ఆదర్శప్రాయమన్నారు. ఈ దొరగాడు ఇంతకంటే ఇంకా నన్ను ఏ విధంగా నష్ట పెట్టగలడు అన్న ఆమె మాటలో ఐలమ్మ పోరాట స్ఫూర్తి అర్థమవుతుందని, ఎంత కష్టం వచ్చిన కృంగి పోకుండా సవాల్ చేస్తూ ధైర్యంతో ముందుకు సాగిన ఆమె మన అందరికి స్ఫూర్తి దాయాకమన్నారు. హైదరాబాద్ లోని కోఠి ఉమేన్స్ కాలేజ్ కి అలాగే మన జిల్లా మహిళ సమాఖ్య కి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకోవడం మనకు ఎంతో గర్వ కారణమన్నారు. 1940 నుండి 1985 సంవత్సరం వరకు ఎన్నో పోరాటాలు చేసిందన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె చూపిన తెగువ అందరికీ ఆదర్శమని తెలిపారు. పాలకుర్తి కి సంబందించిన వ్యక్తి ని పెళ్లి చేసుకొని ఇక్కడి నుండీ ఎన్నో పోరాటాలు చేసి చరిత్ర లో మిగిలిపోయిన ఐలమ్మ జీవితం మనకు ఎంతో ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకల జమున, బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, రజక సంఘం జిల్లా నాయకులు ఉల్లెంగెల వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో...

కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా కార్యాలయంలో గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి డీసీసీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తికి చెందిన చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన ఉద్యమకారిణి అని, వీరవనిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు జక్కుల అనిత, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మాజీ కౌన్సిలర్ మేడే శ్రీనివాస్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రామచంద్రం, ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రజక సంఘం ఆధ్వర్యంలో...

జనగామ : వీరనారి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం జనగామ పట్టణంలో జయంతి వేడుకలు నిర్వహించారు. జయంతి వేడుకల కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకుకనకారెడ్డి, సీపీఐ(ఎం) నాయకులు పాల్గొని ఐలమ్మ గొప్పతనాన్ని వీరోచిత పోరాటాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ త్యాగం మరువలేనిది అన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారంలో పటిమతో ముందుకు సాగాలన్నారు. ఈకార్యక్రమంలో రజక సంఘం నాయకులు వెంకటేశం, మనోహర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీని బొంద పెట్టాలి

పాలకుర్తి : భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం వీరోచితంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట చరిత్రతో సంబంధం లేని బీజేపీ చరిత్రను వక్రీకరిస్తుందని, సాయుధ పోరాట చరిత్ర గురించి మాట్లాడే అర్హత బిజెపికి లేదని, సాయుధ పోరాట స్ఫూర్తితో బిజెపిని బొంద పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు సింగారపు రమేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం తెలంగాణ తల్లి ఐలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి ఐలమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు చిట్యాల యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న సాయుధ పోరాట యోధుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పేదల సమస్యలు ఉన్నంతకాలం ఎర్రజెండాలు పోరాడు తూనే ఉంటాయని అన్నారు. పాలకుర్తి ప్రాంత ప్రజల్లో పోరాటా స్ఫూర్తిని నింపేం దుకు ఐలమ్మ పేరున స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఐలమ్మ పేరున భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న, సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, సీపీఐ(ఎం) మండల నాయకులు మాసంపల్లి నాగయ్య, రజక వత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మదర్, తెలంగాణ తల్లి ఐలమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రాపర్తి మంజుల, ఉపాధ్యక్షురాలు చిట్యాల సంధ్యారాణి, రజక వత్తిదారుల సంఘం జిల్లా నాయకులు భూమా రంగయ్య లొంక అంజమ్మ చిట్యాల పద్మ, చిట్యాల మంగేశ్వరి, లొంక శ్రీనివాస్, అనంతోజు రజిత, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గురువారం తహసిల్దార్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి తహశీల్దార్ శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఐ రాకేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఐలమ్మ కు అరుదైన గౌరవం : చిట్యాల శ్వేత

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు సాకలి ఐలమ్మకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అరుదైన గౌరవం ఇచ్చిందని తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత అన్నారు. ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని గురువారం పాలకుర్తిలో గల ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాదులోని కోటి మహిళా యూనివర్సిటీకి సీఎం రేవంత్ రెడ్డి ఐలమ్మ పేరు పెట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తాజా మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, వి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి యాకయ్య గౌడ్, పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం, నాయకులు ముగ్గుల్లా కుమార్, గాదపాక సెక్రటరీ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

వీరవనిత ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని పాలకుర్తి లో గల ఐలమ్మ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ తో కలిసి సత్యనారాయణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు వాంకుడు నరేందర్ పవార్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు భాస్కర్ నాయక్, గాదెపాక భాస్కర్, పాలకుర్తి మాజీ సర్పంచ్ కమ్మగాని ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం : వీరనారి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని తహశీల్దార్ వినయలత, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, రజక సంఘం మండల అధ్యక్షుడు దీకొండ రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఐలమ్మ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్, ఎంపీఓ రఘురామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, రజక సంఘం సభ్యులు ఎదునూరి వీరయ్య, నాగరాజు, అంజయ్య, సోమనర్సయ్య , బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : గురువారం మండల కేంద్రంలో సాయుధ పోరాటాల వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు సీపీఐ(ఎం) పార్టీ, రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : వీరనారి చాకలి ఐలమ్మ 129 జయంతిని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం రాష్ట్ర నాయకుడు దూది గాని నాగరాజు ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : వీరనారి చాకలి (చిట్యాల)ఐలమ్మ అంటేనే పోరాట స్ఫూర్తికి ప్రతీకని, ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న అన్నారు. చాకలిఐలమ్మ 129జయంతి ఉత్సవాల పురస్కరించుకుని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాటికొండ గ్రామంలో మండల కన్వీనర్ అక్కినపల్లి అంజయ్య ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రజక సంఘం నాయకులు అక్కినపల్లి సత్తయ్య, వెంకటయ్య, వీరయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : వీరనారి ఐలమ్మ 129వ జయంతి కొడవటూరులో ఘనంగా నిర్వహించారు. వీరనారి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ గా నామకరణం చేసిన ప్రభుత్వానికి రజక సంఘం సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు మిన్నలాపురం జలంధర్,ఎల్లయ్య ,సిద్ధిలింగం, బాల్ నర్సయ్య కుమార్, కిషోర్, భానుచందర్ , భాస్కర్, బాల సిద్ధులు, రఘు, అనిల్, శివకుమార్, శ్రీధర్, రాజు, అజయ్ ప్రభాకర్ మరియు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల పక్షాన పోరాడేది సీపీఐ(ఎం) పార్టీయే

- పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు

నవతెలంగాణ-జఫర్‌గడ్



పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సీపీఐ(ఎం)పార్టీ ఒక్కటేనని, పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు రాపర్తి రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) గ్రామ మహాసభ నల్ల తీగల శ్రీను అధ్యక్షతన జరిగింది. మహాసభలో గత మూడేళ్లలో జరిగిన కార్యక్రమాలను సమీక్షించారు. అనంతరం రాపర్తి రాజు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలని తెలియజేశారు. సీపీఐ(ఎం) ధనికులపార్టీ కాదు, అట్టడుగు వర్గాల పేద ప్రజల కార్మికుల శ్రామికుల పార్టీ అన్నారు. సమస్యలు ఎక్కడుంటే ఎర్రజెండా పార్టీ ఎక్కడ ఉంటుందన్నారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని, కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. దేశంలో రోజు రోజుకు పెరిగిపోతున్న మతోన్మాదులకు బుద్ధి చెప్పేది ఒక కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనన్నారు. రాష్ట్రంలో కూడా పోరాటాలను ప్రారంభించే సమయం ఆసన్నమైందని, ఎన్నికల సమయంలో రేవంత్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లపై పోరాటాలకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను యువకులు గుర్తించి ప్రజాపోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తుకు మార్క్సిజమే మార్గమని అన్నారు. దేశంలో నేడు మతతత్వం పెచ్చరెల్లి పోతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం పరిపాలన ప్రభుత్వ కార్యక్రమాల్లో మత విద్వేషాలను రెచ్చగొడుతూ పాలన సాగిస్తున్నారని విమర్శించారు.గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసే పార్టీ ఎదుగుదలకు కార్యకర్తలు తోడ్పడాలని సూచించారు.

ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా సభ్యులు చందు నాయక్, మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య, కార్యదర్శులు సభ్యులు సుధాకర్, మండల కమిటీ సభ్యులు వడ్లకొండ సుధాకర్, పాల్గొన్నారు.

స్థాయిమరచి విమర్శలు సిగ్గుచేటు : యూత్ కాంగ్రెస్

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తెలుసుకోకుండా మాజీ మంత్రి ఎర్రబెల్లి మెప్పు పొందేందుకు స్థాయి మరచి విమర్శలు చేయడం సిగ్గుచేటని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్ దుయ్యబట్టారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికాలో ఉంటున్న ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి నియోజకవర్గంలో ఏంజరుగుతుందో తెలుసుకోకుండా ఎర్రబెల్లి మెప్పు పొందేందుకు గులాంగిరి చేస్తున్నాడని విమర్శించారు. తిరుపతిరెడ్డి ఎమ్మెల్యే, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జిలను విమర్శించడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. వారిని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సామాన్య ప్రజలు ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఎందుకు పేదలకు కేటాయించలేదని మాజీ మంత్రి ఎర్రబెల్లిని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. దమ్ముంటే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను సమీకరించి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటిముందు ధర్నా చేయాలని తిరుపతి రెడ్డికి సవాల్ విసిరారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు రాజకీయంగా సమాధి చేసినప్పటికీ మార్పు రాలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు మద్దతు పలకాలని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వాంకుడోత్ నరేందర్ పవార్, రామేశ్వరం మాజీ సర్పంచ్ రాములునాయక్, కొడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాకేష యాదవ్,మాజీ ఉపసర్పంచ్ నూనవత్ హరిలాల్, కిషన్‌నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు అభిరామ్, అశోక్, భాస్కర్, వెంకన్న పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు...

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : ఎస్పీ

నవతెలంగాణ-మహబూబాబాద్

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, దొంగతనాలు, నేరాలను కట్టడి చేయొచ్చని, ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. ప్రజా సంక్షేమం కోసం నేను సైతం అంటూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం మహబూబాబాద్ జిల్లా గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ వారు రూ.1,00,000 జిల్లా పోలిస్ కార్యాలయంలో గురువారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీనకి అందజేశారు. మరో రూ.50వేలు కూడా త్వరలో పోలీస్‌శాఖకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వ్యాపారులు ఇలానే ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు పమ్మి సనాతనచారి, సెక్రటరీ ముల్లంగి మోహన్ రెడ్డి, ట్రెస్సెరీ చందా రవి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. డీఎస్పీ తిరుపతిరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ సరవయ్య పాల్గొన్నారు.

అందుబాటులో అత్యవసర మందులు

డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రమీలరావు

నవతెలంగాణ-మహబూబాబాద్

రోగులకు అవసరమైన అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీలరావు సూచించారు. గురువారం మహబూబాబాద్‌లో యూపీహెచ్‌ఎస్సీని, బస్తీ దావఖానాను తనిఖీ చేశారు రికార్డ్స్, రిజిస్టర్స్, అటెండెన్స్ పరిశీలించి సమయపాలన పాటించాలని లేకుంటే తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. వ్యాక్సిన్‌ను పరిశీలించి కోల్డ్ చైన్ మెయింటైన్ చేయాలని ఫార్మసిస్టుకు సూచించారు. అలాగే డ్రగ్స్ స్టోర్ ను పరిశీలించి మందులను ఎప్పటికప్పటికీ తెప్పించుకోవాలని అన్నారు. తేలు కాటు, పాము కాటు బాధితులకు అన్ని ఇంజక్షన్లు అందుబాటులో ఉంచు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ గీత, సూపర్వైజర్ పుష్పలీల, ఫార్మసిస్ట్ సృజన డాక్టర్ శివ స్టాఫ్ నర్స్ భవాని, స్వర్ణ ల్యాబ్, టెక్నీషియన్ రాజేందర్ డీఈవో శారద, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు

డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రావణ్‌కుమార్

నవతెలంగాణ-గూడూరు

మిషన్ భగీరథ ద్వారానే స్వచ్ఛమైన తాగునీరు అందుతుందని మిషన్ భగీరథ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రావణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథశాఖ ఆధ్వర్యంలో మూడు రోజులుగా హెచ్‌డిపిఈ అండ్‌పివిసి అవగాహన సదస్సులో గురువారం మిషన్ భగీరథ సహాయకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. శ్రావణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ మిషన్ భగీరథ పైపులైన్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పర్యవేక్షణ తీరు, విధులపై అవగాహన పెంపొందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజినీర్ దినేష్, గ్రిడ్ ఏఈ సతీష్, మిషన్ భగీరథ సూపర్వైజర్ లక్ష్మణ్, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

రుణమాఫీ డబ్బులు ఇవ్వాలి : గిరిజన సంఘం

నవతెలంగాణ-కురవి

రైతులందరికీ వెంటనే రుణమాఫీ డబ్బులను జమ చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ డిమాండ్ చేశారు. గురువారం బలపాల ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్‌కు గిరిజన సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిందని, కానీ అర్హులైన రైతులకు డబ్బులు ఇవ్వడంలో బ్యాంక్ ఇబ్బంది పెడుతుందన్నారు. అర్హులైన రైతులకు రుణమాఫీ డబ్బులు ఇవ్వకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఇందుకు పూర్తి బాధ్యత బ్యాంక్ అధికారులే వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రన్వాల్ రామకష్ణనాయక్, మాలో తు హరిలాల్ నాయక్,మాలోతు స్వామి నాయక్, మాలోతు ఈరా, మాలోత్ వెంకన్న, మాలోత్ రమేష్ నాయక్, మాలోత్ ధర్మ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ ఎంఈఓగా వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ ఎంఈఓగా శీలం వెంకటేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. యుటిఎఫ్ జిల్లా, మండల నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు బానోత్ హరినాయక్, మహబూబాబాద్ మండల అధ్యక్షులు జి సంజీవ, ప్రధాన కార్యదర్శి కోటూరు శ్రీనివాస్, సీనియర్ సభ్యులు ఎస్‌కె ఇమామ్, యూటీఎఫ్ సభ్యురాలు ఇ సునిత, కార్యవర్గ సభ్యులు కే రాజశేఖర్ పాల్గొన్నారు.

నూతన ఎంఈఓకు ఎస్టీయూ సన్మానం

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మండల నూతన ఎంఈఓ(ఎఫ్ఏసి)గా బాధ్యతలు స్వీకరించిన మహంకాళి బుచ్చయ్యను గురువారం ఎంఆర్సీ కార్యాలయంలో ఎస్టియూ మండల నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్టియూ తొర్రూరు మండల అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో సహకరించడంతోపాటు విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-బయ్యారం

తన విధులకు ఆటంకంగించాడని, దుర్భాషలాడుతూ అవమాన పరిచాడని ఓ ఏఎన్ఎం ఫిర్యాదు మేరకు వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై తిరుపతి తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా నేరస్తుల పంచనామా, సాక్షుల విచారణకు వెళ్లిన విచారణ అధికారి విధులను అడ్డగిస్తూ చచ్చిపోతానంటూ బెదిరించాడు. దీంతో మరో కేసు నమోదు చేశారు. రెండు కేసుల్లో నిందితుడైన ధరావత్ మోహన్‌ను గురువారం అరెస్ట్ చేసినట్టు తెలిపారు. నూతన చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసినట్టు ఎస్సై తెలిపారు.

ఎంఈఓ దేవేంద్రాచారికి అభినందనలు

నవతెలంగాణ-బయ్యారం

మండల నూతన ఎంఈఓగా గురువారం బాధ్యతలు చేపట్టిన దేవేంద్రాచారికి జిల్లా ఉపాధ్యాయ సంఘ నాయకులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన ఎంఈఓకు ఎలాంటి ఆటంకాలు లేకుండా విధులు సాఫీగా కొనసాగాలని, వారికి జిల్లా సంఘ నాయకుల సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యుపిపిటిఎస్ జిల్లా కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్, టిటియు జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి భిక్షం, సిపిఎస్ఈయు మండల అధ్యక్షుడు బానోతు రవీందర్, పిఆర్‌టియు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, వివిధ సంఘల సభ్యులు రామేశ్వరరావు, లక్ష్మీనారాయణ, ధనుంజయ్, సుధాకర్, శ్రీనివాస్, లక్ష్మయ్య, అరుణ శోభ తదితరులు పాల్గొన్నారు.

'పోషకాహార పదార్థాలు తీసుకోవాలి'

నవతెలంగాణ-నెల్లికుదురు

గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పోషకాహార పదార్థాలు తీసుకోవాలని ఐసీడీఎస్ నెల్లికుదురు సూపర్వైజర్ నాగమణి, వావిలాల ఇన్‌చార్జి సూపర్వైజర్ మల్లీశ్వరి అన్నారు. మండలంలోని మునిగలవీడు, నర్సింహులగూడెం గ్రామాలలో నెల్లికుదురు వావిలాల సెక్టర్ ఆధ్వర్యంలో పోషక వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ సెంటర్‌లో అందించే పౌష్టికాహారంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పల్లె దావాఖాన డాక్టర్ త్రివేణి రమ్య, పంచాయతీ కార్యదర్శి మణిదీప్, వావిలాల, నెల్లికుదురు సెక్టర్ అంగన్‌వాడీ టీచర్లు హిమబిందు, ఊర్మిళ, వీరలక్ష్మి, వెంకటమ్మ జమాల్బి మహతి సరోజన, రాజేశ్వరి, మంజుల అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో మూగజీవాలు మృత్యువాత

గాలివారిగూడెంలో విషాదం

నవతెలంగాణ -మరిపెడ



ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో 10జీవాలు(ఒక గొర్రెపోతు, 9 గొర్రెలు) మత్యువాత పడిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గాలివారిగూడెం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గాలివారిగూడెం గ్రామానికి చెందిన రాజుల నరసయ్య మనువడు నగినబోయిన వెంకటేష్ గొర్రెలను మేతకు తీసుకొని వెళుతున్న క్రమంలో రహదారిపై తెగిపడి ఉన్న 11 కేవీ విద్యుత్ వైరుకు ప్రమాదవశాత్తు తగిలి సుమారు రూ.1,50,000 విలువైన 10 మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. దీంతో వెంకటేష్ మనోవేదనకు గురికాగా అతనిని ఆస్పత్రిలో చేర్పించారు. నిరుపేద బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

శ్రమ దోపిడీకి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చిట్యాల ఐలమ్మ

నవతెలంగాణ-మహబూబాబాద్



















శ్రమ దోపిడీకి ఎదురొడ్డి నిలిచిన వీరనారి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చిట్యాల ఐలమ్మ అని, అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఎం డేవిడ్ కొనియాడారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోతో కలసి ఆయన పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వీరనారి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నైజాం సర్కార్‌తో పాటు విస్నూర్ దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి ఐలమ్మ అన్నారు. ప్రజాస్వామ్య బద్దంగా సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. రజక సంఘ ప్రతినిధులు తన దృష్టికి తీసుకొచ్చిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. బీసీ సంక్షేమ అధికారి నరసింహస్వామి, మునిసిపల్ చైర్మెన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, జిల్లా ఉద్యానశాఖ అధికారి జీనుగు మరియన్న, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, సిపిఐ.ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ అజయ్ సారథి, నిమ్మల శ్రీనివాస్, కొలిపాక వెంకన్న, ఉప్పలయ్య, గోపాల్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో

తెలంగాణ వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ జయంతిని గురువారం మహబూబాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ హాజరై ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిరంకుశ రజాకార్లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

తొర్రూరు : భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు రామలింగం, కార్యదర్శి పున్నం సారయ్య అన్నారు. గురువారం స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రజక వత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య, గౌరవ అధ్యక్షులు రామలింగం మాట్లాడారు. ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ వారసులు గ్రామాలలో వత్తిని కోల్పోయి పట్టణాలకు వలస వెళ్లి, పూట గడవని పరిస్థితుల్లో ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రజక వృత్తిదారులను ఆదుకోవాలని కోరారు. సంఘం తొర్రూర్ మండల కార్యదర్శి నిమ్మల సోమయ్య, మండల కార్యదర్శి పొడకంటి శేఖర్, పట్టణ అధ్యక్షులు చింతల మధు, జిల్లా నాయకులు సైదులు, పాల్గొన్నారు.

కురవి : తెలంగాణ సాయుధ పోరాటానికి విప్లవ కణం రగిల్చిన వీరనారి చిట్యాల ఐలమ్మ అని అయ్యవారి పల్లి గ్రామ మహిళలు కొనియాడారు. పంచాయతీ సెక్రటరీ రాము మాట్లాడుతూ.. రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన వీర వనిత ఐలమ్మ అన్నారు. హైమా, మద్దినాల పద్మ, పొన్నెబోయిన ఉపేంద్ర, యలేంద్ర, నలమాస శ్రుతి, అక్కినపల్లి మహేష్, గోళ్ళమూడి శ్రీనివాస్, తాడబోయిన వీరన్న, బుడిగె కిరణ్, వడ్లకొండ రాములు, వెంకన్న, అనిల్‌కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ : వెట్టిచాకిరికి, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన చిట్యాల ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని ఉద్యమాన్ని నిర్వహించాలని న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎస్కె మదర్, ఎస్‌కే బాబన్న, ఎండి షర్ఫుద్దీన్ పిలుపు నిచ్చారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కంబా లపల్లి గ్రామంలో చిట్యాల ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని పిలు పునిచ్చారు. మద్దిరాల వెంకన్న, కాత్రాల రవి చెన్నబోయిన కొమురయ్య, నూకల యాకన్న, బిజ్జ భద్రయ్య, సమ్మన్న నీళ్లకుర్తి వెంకన్న, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో

గార్ల : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎ స్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధు రాలు చిట్యాల ఐలమ్మ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ రాజ కుమారి మాట్లాడుతూ తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళ లోకానికి స్ఫూర్తిగా నిలిచిన ధీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. అధ్యాపకులు చాంప్లు, లక్మా లాల్, బి జోగ్యనాయక్, వి రవీందర్, జి సోమన్న, సత్యనా రాయణ, యు శ్రీనివాస్, జి రాంబాబు, జి సుజాత, స్రవంతి, ఎన్ సంధ్య, నాన్ టీచింగ్ సిబ్బంది విమల, అంబేద్కర్, రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

గార్ల : నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి ఐలమ్మ అని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ యాకుబ్ పాషా అన్నారు. నెహ్రు సెంటర్‌లో తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద చిట్యాల ఐలమ్మ జయంతిని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలనే సంకల్పంతో హైదరాబాద్ లోని కోటి మహిళ యూనివర్సిటీ కి చిట్యాల ఐలమ్మ పేరు పెట్టి గుర్తింపు నిచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మాజీ ఎంపీపీ మాళోత్ వెంకట్ లాల్, కాంగ్రెస్ నాయకులు ఎం రాముగౌడ్, యూత్ నాయకులు కొమరాజు జగదీష్, వీరస్వామి, బాబులాల్, నాగచారి, రాము, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర: తెలంగాణ ధీర వనిత చిట్యాల ఐలమ్మ అని, మహిళా లోకానికి స్ఫూర్తి అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. గురువారం ఐలమ్మ జయంతి ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని పార్టీ కార్యాల యంలో ఆమె చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలమ్మ ఆశయాల సాధనకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, సీతారాం నాయక్, లింగమూర్తి, ఎండీ జాను, జాటోత్ వెంకన్న చందర్, సైదులు, రాంబాబు పాల్గొన్నారు.

బయ్యారం: మండలంలోని కొత్తపేట, గంధంపల్లి ఉమ్మడి గ్రామ పంచాయతీలోని రజక సంఘం ఉపాధ్యక్షుడు మాచర్ల సైదులు అధ్యక్షతన చాకలి ఐలమ్మ 129 వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాచర్ల ఉపేందర్ ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, రజక సంఘ నాయకులు రాములు, చుక్కమ్మ, శివలింగం, ముసలయ్య, సత్యం, ఐలయ్య నాగేశ్వరరావు, వినయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ జయంతిని గురువారం నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ ఏ. వీరస్వామి పూలమాలవేసి నివాళుర్పించారు. తెలుగు లెక్చరర్ రాజు, ఎన్ఎస్ఎస్ పిఓ కే సంతోష్, అధ్యాపకులు, అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : స్థానిక మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద రజాకా సంఘం, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రజక సంఘం టౌన్ అధ్యక్షుడు కొలిపాక నారాయణ, అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి మహంకాళి రామ్, కోమటిపల్లి రజాక సంఘం అధ్యక్షుడు పునుగోటి శ్రీనివాస్, చిన్న నాగారం రజాక సంఘం అధ్యక్షుడు వరిపెల్లి ఉప్పలయ్య, చెట్ల ముప్పారం అధ్యక్షుడు నేరెళ్ల కష్ణ, ఇనుగుర్తి టౌన్ మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, మామిడి శోభన్, చంద్రయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : మండల కేంద్రంలో చిట్యాల ఐలమ్మ జయంతిని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎదెళ్ల యాదవ రెడ్డి, మాజీ జెడ్పీటీసి హెచ్ వెంకటేశ్వర్లు, తాసిల్దార్ కోడి చింతల రాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రజకుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలన్నారు. 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించి సమసలు పరిష్కరించాలని కోరారు. రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వారి పల్లి పూర్ణచందర్, గ్రామ అధ్యక్షుడు రత్నపురం యాకయ్య రంగయ్య, మల్లయ్య వెంకన్న, భూతరాజు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసిన వీరనారి చిట్యాల ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి సోమ రాజశేఖర్‌తో కలిసి మాట్లాడారు. తెలంగాణ పోరాట యోధులను రాష్ట్ర ప్రభుత్వం సమున్నత రీతిలో స్మరించుకుంటుందన్నారు. కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,కౌన్సిలర్ నర్కుటి గజానంద్, కాంగ్రెస్ మహిళ మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు

- ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్



స్వాతంత్రం సిద్ధించి ఏడు దశాబ్దాలు గడిచిన దళితులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలం చెందారని, దళితుల సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య అన్నారు. గురువారం మహబూబాద్ మున్సిపాలిటీ పరిధి ఈదుల పూసపల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు సర్వే అనంతరం జి నాగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు 55 లక్షల 33,000మంది ఉన్నారని సమాజంలో ఆర్థిక సామాజిక రంగంలో అత్యంత వెనుకబడి ఉన్నారని అన్నారు. వీరి అభివృద్ధికి పోరాడి సాధించిన చట్టాలు హామీలు అమలు చేయకుండా దళితులపై పాలకవర్గాలు వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. పూసపెల్లి గ్రామంలో 35 దళిత కుటుంబాలు ఉంటే దళిత బంధు, మూడు ఎకరాల భూమి ఏ ఒక్కరికి రాలేదని అన్నారు. అంతర్గత సీసీ రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. పోడు భూములకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వకపోవడంతో రైతు భరోసా, బ్యాంకు రుణాలు ఇతర సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రం మున్సిపాలిటీ పరిధి శివారుపల్లె ఈ విధంగా ఉంటే జిల్లాలోని మిగతా దళితవాడలు పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అంబేద్కర్ అభయా హస్తం కింద దళిత కుటుంబానికి 12 లక్షలు, వ్యవసాయ కార్మికులకు ఏటా 12000 రూపాయలు మున్సిపాలిటీ పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి పనుల కల్పన, ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పెన్షన్, ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, కలుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గౌని వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, కాలనీవాసులు నాగేల్లి వెంకన్న ,చెడుపాక ఉప్పలయ్య, ఆడెపు రవి, తదితరులు పాల్గొన్నారు.

పేదరికం ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది

కురవి : దేశంలో పేదరికం ఉన్నంతకాలం ఎర్రజెండాకు తిరుగులేదని, రాబోయేది కాలం కమ్యూనిస్టులదేనిని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు గొల్లపల్లి నాగయ్య అన్నారు. గురువారం సీపీఐ(ఎం) రాజోలు గ్రామ మహాసభలను నాగయ్య ప్రారంభించారు. ముందుగా గ్రామంలో ఎర్రజెండా ను గ్రామ కార్యదర్శి నాలం వెంకన్న ఆవిష్కరించారు. అనంతరం గొల్లపల్లి కృష్ణ, కొమ్ము మంజుల, కేదసు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహాసభలో నాగయ్య మాట్లాడారు. దేశంలో ఎర్రజెండా కమ్యూనిస్టుల పని అయిపోయిందని కొందరు తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. దేశంలో ఎర్రజెండా పలుచబడడం వల్లనే పేదలు కార్మికులు, మధ్యతరగతి ప్రజానీకంపై ప్రభుత్వంల దాడులు పెరిగాయని అన్నారు. అనేక హక్కులు, చట్టాలను బీజేపీ ప్రభుత్వం రద్దు చేస్తుందని తెలిపారు. శ్రీలంకలో ఎర్రజెండా ఎగరడంతో కార్పొరేట్ల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయని, దేశంలో కూడా జరగబోయేది అదే అన్నారు. బీజేపీ పాలనలో నిరుద్యోగం, నిత్యవసర సరుకుల ధరలు పెరిపోయాయని అన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని అన్నారు. జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు, మండల కార్యదర్శి మల్లెడి కోటయ్య, షేక్ మల్సూర్, వెంకన్న, మనోహర్, అనిల్, రాజేష్ , వెంకన్న, సుధాకర్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి

ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత

నవతెలంగాణ -మరిపెడ



స్వయం సహాయక సంఘాల ద్వారా ఇచ్చే రుణాలు మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, మహిళలకు అనేక రకాల చట్టాలు ఉన్నప్పటికీ నేటికీ లైంగిక వేధింపులు దాడులు దౌర్జన్యాలు హత్యలుపెరుగుతున్నాయని, మహిళా హక్కుల సాధన కోసం ప్రతి మహిళ ఉద్యమంలోకి రావాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత అన్నారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక టీటీడీ కళ్యాణ మండపం అవరవణంలో మండల రెండవ మహాసభ ఘనంగా జరిగింది. ముందుగా ఐద్వా నాయకులు పసుపులేటి శోభ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల అధ్యక్షురాలు జిన్నా మాధవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహాసభలో కవిత మాట్లాడారు. మహిళలు పైసా పైసా కూడబెట్టి బ్యాంకులలో లక్షల డబ్బు జమ చేస్తున్న వారి డబ్బు వారికే వడ్డీ లేని రుణాల కింద ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ మహిళా సంఘాల కు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారిని ప్రోత్సహించాలని కోరారు. ప్రజా పాలన ప్రభుత్వంలోనూ మహిళలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. ప్రతి మహిళకు రూ.2500 నగదు, గ్యాస్ సబ్సిడీ వర్తించటం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మహిళా సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. ఐద్వా నాయకురాలు సావిత్ర, జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాణాల రాజన్న సీఐటీయూ మండల నాయకులు పసుపులేటి యాదగిరి పాల్గొని సందేశాన్ని ఇచ్చారు. ఐద్వా మండల నాయకురాలు నందిపాటి ఉప్పలమ్మ, పాల్వాయి ఎల్లమ్మ, పి శోభ, శ్రీదేవి, మమత, మహబూబా, జినక శైలజ, పుల్లూరి పద్మ, ఇద్దమ్మా, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా మండల కమిటీ ఎన్నిక

అధ్యక్షురాలుగా కే శ్రీదేవి, కార్యదర్శిగా దొంతు మమత



ఐద్వా మరిపెడ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత ఆధ్వర్యంలో కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షురాలుగా కే శ్రీదేవి, ప్రధాన కార్యద ర్శిగా దొంతు మమత, ఉపాధ్యక్షురాలుగా నందిపాటి ఉప్పలమ్మ స హాయ కార్యదర్శిగా జిన్న మాధవి, మట్టే మహిబూబా, కోశాధికా రిగా జినక శైలజ, కార్యవర్గ సభ్యులుగా మరో 10 మంది ఉన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ నుంచి రాహుల్ బహిష్కరణ

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు చుక్కప్రశాంత్

నవతెలంగాణ-పర్వతగిరి

ఎస్ఎఫ్ఐ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కార్యదర్శి ఎద్దు రాహుల్‌ను ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నుండి బహిష్కరించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. పర్వతగిరి మండలంలో ఎద్దు రాహుల్‌కు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘానికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

-టీడీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్య

నవతెలంగాణ-ఖానాపురం

ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీడీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు గురువారం టీడీఎఫ్ మండల శాఖ సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ 317 సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని అన్నారు. పీఆర్సీని ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న డీఎలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి ఉపాధ్యాయ సర్దుబాటు నిబంధనలు పాటించని కారణంగా వాటిని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహులు, మండల బాధ్యులు మోతిలాల్, రాజశేఖర్, జగన్, సంతోష్, అధ్యక్షుడు కొర్ర రమేష్‌లతో పాటు పాల్గొన్నారు.



పనుల గుర్తింపు మొదలుపెట్టాలి

ఇన్చార్జి ఎంపీడీఓ కమలాకర్

నవతెలంగాణ-గీసుగొండ

అక్టోబర్ 02న గ్రామసభలు నిర్వహించి గ్రామాల్లో పనుల గుర్తింపు కార్యక్రమాన్ని మొదలు పెట్టాలని ఇన్చార్జి ఎంపీడీవో కమలాకర్ కార్యదర్శులకు వివరించారు. మండల పరిషత్ మందిరంలో పనులను గుర్తించి ప్రణాళిక తయారీ 2025-26 సంవత్సరానికి గాను కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు చేయడానికి సిద్ధంగా వున్న పనులను గుర్తించి 100శాతానికి 300శాతం పనులు ఎంచుకోవాలని కార్యదర్శులకు చెప్పారు. ఏంజిఎస్ఆర్ఈజిఎస్ 266 పనులపై గ్రామసభ అనంతరం పనులు గుర్తించి ఆమోదం అనంతరం మంజూరుకు డీఆర్డిఏ కార్యాలయానికి పంపాలని కోరారు. కార్యక్రమంలో ఏఈపిఆర్ సుధాకర్, ఏపీవో చంద్రకాంత్, ఈసీ శ్రీలత, రాజు, సురేష్, సుష్మ పాల్గొన్నారు.



ఉర్సు దసరా ఉత్సవాలు చారిత్రాత్మకం

- బల్దియా మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-కాశిబుగ్గ

కరీమాబాద్ ఉర్సు రంగలీల మైదానంలో నిర్వహిస్తున్న సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలు ఎంతో చారిత్రాత్మకమైనవని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం కరీమాబాద్ దసరా ఉత్సవ కమిటీ నాయకులు మేయర్ సుధారాణితో పాటు మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడేను కలిసి దసరా ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ రంగలీల మైదానంలో గత వందేండ్లుగా సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను లక్షలాదిమంది సమక్షంలో నిర్వహిస్తున్నారని, ఈసారి మరింత ఘనంగా నిర్వహించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ తరపున అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు తగిన సిబ్బందిని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగపురి సంజయ్ బాబు, మేడిది మధుసూదన్ కోశాధికారులు మండల వెంకన్నగౌడ్, వెలిదే శివమూర్తి, ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్ ఉపాధ్యక్షులు నాగపురి రంజిత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



నేటి ఉద్యమకారుల సన్మానానికి తరలి రావాలి

జిల్లా అధ్యక్షుడు నందగిరి రజనీకాంత్

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా ఉద్యమ నాయకులు నందగిరి రజనీకాంత్, ఆకుల సాంబారావు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారులు నేడు (శుక్రవారం) సికింద్రాబాద్ హరిహర కళాభవన్లో జరిగే ఉద్యమకారుల సన్మానం, ఉద్యమ కారుల డిమాండ్ల సమా వేశానికి మలిదశ ఉద్యమకారులు తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోనెల నరహరి పరికి కోఆర్డినేటర్ బొట్ల పవన్, మామిండ్ల ఐలయ్యకొమరస్వామి, సారయ్య, రవి, భాషబోయిన సమ్మయ్య, ఓదెల రవి, కుమ్మరస్వామి ఉద్యమకారులు పాల్గొన్నారు.



వర్ధన్నపేట ఎంఈఓగా శ్రీధర్

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలానికి నూతన ఎంఈఓగా మామునూరి శ్రీధర్ గురువారం బాధ్యతల స్వీకరించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట మండల పక్షాన ఆయనకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు మనుజేందర్‌రెడ్డి, కార్యదర్శి అశోక్, కుమారస్వామి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పర్వతగిరి మండల ఇన్‌చార్జి ఎంఈఓగా గాయపు లింగారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండల నోడల్ అధికారిగా విధుల నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండల విద్యా వనరుల కేంద్రం (ఎమ్మార్సీ)లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్సి సిబ్బంది శాలువాతో సత్కరించి స్వాగతం తెలిపారు. అనంతరం లింగారెడ్డి మాట్లాడుతూ బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది, ఏంఐఎస్ కోఆర్డినేటర్ శిల్ప, సీఓ జయరాజ్, సీఆర్‌పిలు ప్రవీణ్, రజిత, శ్రీనివాస్, సుధ,లోకేష్, సంధ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాగరాజు రాజీనామా చేయాలి

ఎమ్మార్పీఎస్ డిమాండ్

నవతెలంగాణ-పర్వతగిరి

మాల ఉద్యోగస్తుల సమావేశంలో మాదిగలను కించపరిచేలా మాట్లాడిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వెంటనే తమ పదవికి నైతికంగా రాజీనామా చేయాలని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ హాజరై మాట్లాడుతూ మాల ఉద్యోగస్తుల సమావేశంలో మాదిగలను కించేపర్చేలా ఏ,బీ, సి,డి వర్గీకరణకు వ్యతిరేకంగా మాట్లాడిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో మాలల ఓట్లు 6000 ఉంటే మాదిగల ఓట్లు 60000వేలు ఉన్నాయని, ఒక్క మాలలే ఓట్లేస్తే గెలిచినా అనడం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగల పట్ల వివక్షత చూపిన ఎమ్మెల్యే నాగరాజు వెంటనే నైతికంగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ వాదిని అని చెప్పుకునే ఎమ్మెల్యే నాగరాజు అంబేద్కర్ సామాజిక న్యాయ సూత్రం వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఒక మాలవర్గమే రిజర్వేషన్ ఫలాలు తినాలని మాట్లాడడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో మాసాని గోపాల్, ఎంఎస్‌పి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి,గోలి సుధాకర్ ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు,జిల్లా ధర్మయ్య,ఎంఎస్పి జిల్లా కార్యదర్శి, బిర్రు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



నేటి హలో విద్యార్థి-చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి

ఎస్ఎఫ్ఐ మండల నాయకులు దీగొండ భరత్

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో విద్యార్థి మహాగర్జన చలో హైదరాబాదును జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లను ఎస్ఎఫ్ఐ మండల నాయకులు దిగొండ భరత్ గురువారం విడుదల చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ములుగు మండల నాయకులు దిగొండ భరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ను ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అదే విధంగా గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపాలని రాష్ట్రవ్యాప్తంగా డీఈవో, డిప్యూటీ డీఈవో, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు జగన్నాథం నవీన్, డిగ్రీ కళాశాల కార్యదర్శి వంకాయల రంజిత్, రాము ,లక్ష్మణ్, అరవింద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నిఘా నీడలో ములుగు జిల్లా

సీసీ కెమెరాలను ప్రారంభించిన మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని సిసి టివి కామైండ్ కంట్రోల్ రూమ్‌లో సిసి కెమెరాలను రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ములుగు జిల్లాలో మహమ్మద్ గౌస్ పల్లి నుండి మొదలు కొని జిల్లా చుట్టూ సరిహద్దుల వరకు ప్రతి



మండలంలో ప్రతి గ్రామములో సిసి కెమెరాలను అమర్చిడం జరిగిందని సిసి కెమెరాల మూలాన నేరస్తులను కానీ ప్రమాదాలను నివారించేందుకు సులభతరం అవుతుందని అన్నారు. ములుగు జిల్లా పర్యాటక కేంద్రంగా రామప్ప దేవాలయం ఆసియాలోనే అతి పెద్ద జాతర శ్రీ సమ్మక్క సారలమ్మ వాజేడు వాటర్ ఫాల్స్ శ్రీలక్ష్మీ నరసింహస్వామి లాంటి అనేక పర్యాటక కేంద్రాలు ఉన్నాయని అన్నారు. పర్యాటకుల రద్ది దశ్య ఎలాంటి ప్రమా దాలు జరగకుండా మూడో నేత్రంగా సిసి కెమెరాలు పని చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శభరిష్, జిల్లా పోలీస్ అధికారులు అడిషనల్ ఎస్పీ గీతే, డీఎస్పీ నలువాల రవీందర్, సీఐ శంకర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛత సేవా పక్షోత్సవాల్లో అందరూ పాల్గొనాలి

విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

నవతెలంగాణ-ములుగు

స్వచ్ఛత సేవా పక్షోత్సవాలలో విస్తతంగా పాల్గొని పరిసరాలు పరిశుభ్రత, మొక్కల నాటి సంరక్షించడం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం ములుగు మండ లంలోని మల్లంపల్లి పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవా హీ కార్యక్రమం క్రింద నిర్వహించిన ఇండోర్ గేమ్స్ చెస్ క్యారమ్స్ పోటీలలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. విద్యార్థులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత పెట్టుకోవాలని అన్నారు. ప్రభుత్వం విద్యకోసం అనేక కార్య క్రమాలు అమలు చేస్తున్నదని, వాటిని సద్వి నియోగం చేసుకోవాలని, ఉన్నత చదువులు



అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే అన్నారు. విద్యార్థులకు లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ దిశగా చదువు సాగించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులకు క్యారియర్ గైడెన్స్ ఒరిఎంటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం, విద్యాబోధన, మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరును అడిగి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా ర్థులకు మెరుగైన విద్యాబోధన జరగాలని సూచించారు. అంతకుముందు మల్లంపల్లి గ్రామ పంచా యితీ ఆవరణంలో ఉన్న మార్కెట్ స్థలంను, పశువుల సంత స్థలంను, అనంతరం జంగలపల్లిలోని మార్కెట్ స్థలంను, పశువుల సంత స్థలంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ ఉన్న షెడ్ లను ఉపయోగంలోకి తీసుకొని రావాలని సూచించారు. రోడ్డు మీద పేదవారు చిన్న చిన్న టెంట్లు వేసుకొని వ్యాపారం చెయడం వలన ట్రాఫిక్ అంతరాయం జరుగుతుందని, అమ్ముకొని వారికి ఇబ్బందులు కలగకుండా అదనంగా షెడ్స్ నిర్మించుటకు ఎన్ని షేడ్స్ అవసరం ఉన్నవి ప్రతిపాదనలు సమర్పించాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా ఇంకుడు గుంతలు నిర్మించాలని, మార్కెట్ పశువుల సంత స్థలంలలో మొర్రం వేయించి చదును చేసి, చుట్టూ ఫెన్స్ కొట్టించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, పాఠశాల హెచ్ఎం తిరుపతి, ఎంపీడీఓ రామకష్ణ, ఏపీఓ రాజి, ఎస్ బి ఎం జిల్లా కోఆర్డినేటర్ షర్ఫున్నీషా, పంచాయతీ కార్యదర్శి రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరునే కొనసాగించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరును యథావిధిగా కొనసాగించాలని మండల కేంద్రంలో గురువారం ఆర్యవైశ్య సంఘం మండల సభ్యుల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్వతగిరి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దారంపూర్ణ చందర్ మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములుగా పేరుకు బదులుగా సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని,



కమ్యూనిస్టు పార్టీ కోరికను పురస్కరించుకొని పేరు మార్పుకు అన్ని రాజకీయ పార్టీల అంగీకరిస్తే పేరు మార్పు చేయగలమని ప్రకటించడాన్ని యావత్ ఆర్యవైశ్యులుగా ఖండిస్తున్నామన్నారు. పేరు మార్చకూడదని ఉద్దేశంతోనే పర్వతగిరి తహసిల్దార్ టి వెంకటస్వామికి వినతిపత్రాన్ని అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల కార్యదర్శి పుల్లూరు బిక్షపతి, గ్రామ అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాస్, ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులు దారం రాము, దుబ్బ రాజేశ్వర్, దొడ్డ రమేష్, దేసు, రాము, విజయ్, పూర్ణచందర్, దొడ్డ శ్రీధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యారంగంలో మార్పులపై సంఘాలతో చర్చించాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగేశ్వర్

నవతెలంగాణ-పర్వతగిరి

నూతన జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేయదలిచిన మార్పులపై ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో ఆయా పాఠశాలలను గురు వారం సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు అమలవుతున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాల విధానాన్ని



సమూలంగా మార్చే క్రమంలో ఎదురవనున్న అన్ని రకాల సమస్యలను అన్ని కోణాల్లో ఆలోచించాలని ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలకు విలువని వ్వాలని కోరారు. చేయదలిచిన మార్పుల వల్ల కార్పొరేట్ విద్యా వ్యాపారుల హస్తాల్లో చిక్కిన ఇంటర్ విద్యకు తోడు తొమ్మిది, పది తరగతులు కూడా చేరే ప్రమాదం ఉందని ఇది విద్యను సామాన్యులకు దూరం చేయడమే అవుతుందని అన్నారు. టీపీటీఎఫ్ టిపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో పాఠశాలల సందర్శన, సమస్యల సేకరణలో భాగంగా వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపెల్లి, నల్లబెల్లి, కొత్తపెల్లి, ల్యాబర్తి, వర్ధన్నపేట ఉన్నత,ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా నల్లబెల్లి పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో భోగేశ్వర్ మాటల్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, నాయకులు పూర్వ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లానాయకులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

తాజా మాజీ సర్పంచులు తమ పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుతూ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గురువారం శాంతియుతంగా నిరసన చేపట్టి ఎంపీడీవోకు వినతిపత్రాన్ని అందించారు. కార్యాలయంలో నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, నల్లబెల్లి సర్పంచ్ నానబోయిన రాజారాం గ్రామాల అభివద్ధి కోసం అప్పులు చేసి అనేక తిప్పలు పడుతూ గ్రామాన్ని అభివద్ధి పరిస్తే చివరకు అప్పులె మిగిలాయని అన్నారు. తక్షణమే ప్రభుత్వం సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఒకరోజు నిరాహార దీక్ష నిర్వహించామని తెలిపారు. వీరికి సంఘీభావంగా దళిత సంఘం నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు తిరుపతి, చిటపట్ల



సురేష్, ప్రకాష్, అమరేందర్, వెంకన్న, మోహన్‌రెడ్డి, రత్నాకర్, సాంబయ్య, నరేష్ పాల్గొన్నారు.

చెన్నారావుపేట : పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ఎస్ఎంసి చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో నల్ల శ్రీవాణికి అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు కుండె మల్లయ్య, మాజీ సర్పంచులు అనుముల కుమార స్వామి, బోడ సమ్మునాయక్, బానోతు రమేష్, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : గ్రామాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడి గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపించిన సర్పంచ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో మాజీ సర్పంచులు గురువారం నిరసన చేపట్టారు. ఈ నిరసనలో మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ సర్పంచులు కాస్త ప్రవీణ్ కుమార్, హట్య, బాషబోయిన ఐలయ్య, వెంకన్న, సుభాన్ బి మౌలానా, నరేష్ పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో జీపీ కార్యదర్శుల నిరసన

నవతెలంగాణ-ఖానాపురం

నల్గొండ జిల్లాలోని ఎంపీడీవో, ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీవోతో సహా ఇద్దరు కార్యదర్శులను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో అబేదబేగం, దోమల రజిత, నరహరి అనిత, శ్యామల, పులి స్రవంతి, సప్త సుప్రజా, సుల్తానా, కల్పన, దివ్య, మాలతి, సుధాకర్, యుగేందర్, బాలు, రాంబాబు, భారత్, హుస్సేన్,



జనార్ధనలతోపటుతదితరులు పాల్గొన్నారు.

గీసుగొండ : గ్రామ అభివృద్ధి పనులకు సహకరించే కార్యదర్శులపై సస్పెన్షన్ తగదని వెంటనే ఎత్తేయాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా మూకుమ్మడిగా విధులు బహిష్కరిస్తామని జిల్లా పంచాయితీ కార్యదర్శుల ఫోరం నాయకులు శ్రీధర్ అన్నారు. నల్గొండ జిల్లా గుర్రంపోడు ఎంపిడివో, ఇద్దరు కార్యదర్శుల సస్పెండ్‌పై స్పందిస్తూ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల కార్యదర్శులు నల్లా బ్యాడ్జి లతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శులు కల్యాణి, సునీత, సరిత, ప్రవీణ, లావణ్య, హేమలత, స్వప్న, సునీత, శారద, రవీకర్, అనిల్, చిత్తరంజన్, షకీల్ పాల్గొన్నారు.

రామప్ప దేవాలయాన్ని కాపాడుకోవాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమరి లక్ష్మణరావు

నవతెలంగాణ-ములుగు

వెంకటాపూర్ మండలంలోని ప్రకతి వారసత్వ సంపద రామప్ప దేవాలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఇటీవల రామప్ప దేవాలయం వర్షాలు కురవడం గొల్లాల గుడిని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసి గుప్తనిధుల కోసం శివలింగాన్ని తొలగించడం హేయమైన చర్య అని అన్నారు. వెంకటాపూర్ మండలంలో 1027ఎకరాల్లో ఓపెన్ కాస్ట్ చేపట్టాలని గత కాంగ్రెస్ ప్రభుత్వం 2012లో ప్రయత్నించిందని, ప్రస్తుతం సింగరేణి ద్వారా భూసేకరణ చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసిందని, ఇది సుప్రీంకోర్టు గైడ్లైన్స్ విరుద్ధంగా ఐదు కిలోమీటర్ల దూరంలోపే ఉందని ఆయన పేర్కొన్నారు. గతంలో దేవాదుల సొరంగం పనులు రామప్ప దేవాలయం పరిసరాలు నుండి వెళ్తుంటే ఆ బ్లాస్టింగ్లకు రామప్ప దేవాలయానికి ప్రమాదం పొంచి ఉందని ప్రజలు ఆందోళన చేస్తే మాజీ సీఎం కేసీఆర్ పనులు నిలిపివేశారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం సింగరేణి యాజమాన్యం వెంకటాపూర్ మండలంలో ఓపెన్ కాస్ట్ పనులు చేపట్టేందుకు సర్వే జరిపారని, తిరిగి ఓపెన్ కాస్ట్ పనులు చేపడితే బ్లాస్టింగ్‌లతో రామప్ప దేవాలయానికి ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆరోపించారు. నిబంధనలు అతిక్రమించి సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ బ్లాస్టింగ్లు చేపడితే బీఆర్ఎస్ తరపున ప్రజలతో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-మంగపేట

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని మంగపేట సీనియర్ జర్నలిస్టుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ధర్మపురి శ్రీనివాస్ నిమ్మగడ్డ శ్రీనివాస్ అన్నారు. మంగపేట సీనియర్ జర్నలిస్టుల సమావేశం సీనియర్ జర్నలిస్ట్ ఎర్రం స్వామి అధ్యక్షతన గురు వారం మండల కేంద్రమైన మంగ పేటలో జరిగింది. ఈ సమా వేశంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం మంగపేట సీనియర్ జర్నలిస్టుల సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ధర్మపురి శ్రీనివాస్ (సాక్షి), నిమ్మగడ్డ శ్రీనివాస్ (మన తెలంగాణ), సభ్యులుగా ఇప్పలపల్లి రమేష్ (వెలుగు), అక్క పెల్లి రాజేష్ (సీవీఆర్), పల్లపు రమేష్(వీ6) వడ్లకొండ శ్రీనివాస్ (దిశ)లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మండలంలోని సీనియర్ జర్నలిస్టులు కల్లెబోయిన శ్రీనివాస్, మేడ ఆదినారాయణ, ఎర్రం స్వామి, ఇసాక్, మార్త సాంబయ్య, మఠం రమేష్,కురిమిళ్ళ శ్యామ్, ఇప్పలపల్లి రమేష్, నల్లూరి మాధవ్, ఇప్పాళ నరేష్, వడ్లకొండ వీరయ్య రఫీ, నరేష్, పాల్గొన్నారు.



టెన్నికైట్ నేషనల్‌కు జాకారం గురుకుల విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ- ములుగు

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల జాకారం విద్యార్థులు దుర్గం రమణ పదవ తరగతి దుర్గం సత్విక్ 9వ తరగతి టెన్నికాయిట్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనారనీ, ఈనెల 30నుండి వచ్చేనెల రెండో తేదీ వరకు జమ్మూ కాశ్మీర్లో జరిగే పోటీలకు ఇద్దరు విద్యార్థులు వెళ తున్నారని పాఠశాల ప్రధానోపా ధ్యా యులు డాక్టర్ వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ పిచ్చిరెడ్డి, సదయ్య పిడి వెంకటరెడ్డి, పిఈటి భాస్కర్, రామ చంద్రం, దయా నంద్, యాదగిరి, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులను అభి నందించారు. ఆరుగురు విద్యార్థులలో ఇద్దరు తమ పాఠశాల నుండి ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలియజేశారు.



అక్టోంబర్ 1నుంచి వయోవద్ధుల వారోత్సవాలు

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

వచ్చే నెల 1న అంతర్జాతీయ వయోవద్ధుల దినోత్సవాన్ని పురస్క రించుకొని మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న వయోవద్ధుల వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు. గురువారం కలెక్టర్ తన ఛాంబర్లో వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ దివాకర టిఎస్. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని వద్ధాశ్రమాల్లో వయోవద్ధులకు ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తున్నామని, వద్ధులు ఈ కార్య క్రమాల్లో పాల్గొని మానసిక ఉల్లాసం పొందాలని సూచించారు. వయోవద్ధుల హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, గ్రాండ్ పేరెంట్స్ డే, వాక్ థాన్ కార్యక్రమాల్లో వద్ధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారినీ శిరీష, వయోవద్ధుల సంక్షేమ సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగి స్రవంతికి ఘన సన్మానం

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని డీసీసీ బ్యాంక్‌లో ఐదేండ్లుగా స్టాఫ్ అసిస్టెంట్‌గా పని చేసి బదిలీపై వెళ్తున్న గందె స్రవంతిని మణిదీప్ హౌసింగ్ సొసైటీ సభ్యులు, బ్యాంకు, పీఏసీఎస్ సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి రీత్యా ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి నేడు వరంగల్ సెంట్రల్ బ్యాంక్‌కి బదిలీపై వెళ్తున్న సందర్భంగా డిసిసి బ్యాంక్ సిబ్బంది, ములుగు ఖాతాదారులు మణిదీప్ గ్రూప్ సభ్యులు నేడు గందె స్రవంతి సేవలను కొనియాడారు. సన్మన కార్యక్రమాన్ని ఉద్దేశించి మణిదీప్ హౌసింగ్ సొసైటి అదక్ష్యులు గండ్రకోట కుమార్ మాట్లడుతూ ములుగు డిసిసి బ్యాంక్ అభివృద్ధికి ఎంతో తోడ్పటునందించారని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ తిరుపతి, సరిత, బాలకష్ణ, కార్తీక్, మణిదీప్ సొసైటీ సభ్యులు గాదం దేవేందర్, ఓదెలు, చెలుమల్ల రాజేందర్, శ్రీనివాస్, సిద్ధ గోపాల్, పీఏసీఎస్ సభ్యులు శంకరయ్య తదితరరులుపాల్గొన్నారు.



పీహెచ్‌సీలో ఎయిడ్స్‌పై అవగాహన

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం వైఆర్‌జి కేర్ లింక్ వర్కర్ స్కీమ్ సంస్థ హెచ్ఐవీ ఎయిడ్స్ పై అవగాహనా సదస్సు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీత, ఐసిటీసీ కౌన్సిలర్ జె. కుమార్‌సింగ్, లింక్ వర్కర్ టి కిషన్ పాల్గొని మాట్లాడారు.

ఉట్ల మోహన్‌కు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని మచ్చాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయ కులు ఉట్ల మోహన్ ఐదు రోజుల క్రితం ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదం వల్ల చర్మం కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్, సీనియర్ నాయకులు గురువారం ఆయనను పరామర్శించారు. కార్యక్రమంలో చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు పూర్ణచందర్, మండలఉపాధ్యక్షులు చుక్క గట్టయ్య, వెంకన్న, బైకాని ఓదేలు, కష్ణారెడ్డి, మచ్చాపూర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



పంపు ఆపరేటర్లకు శిక్షణ

నవతెలంగాణ-వెంకటాపురం

మండలంలోని 18 పంచాయితీలో 33మంది పంపు ఆపరేటర్లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ నిర్వహించారు. అందులో భాగంగా గురువారం పైపులైన్ల మరమ్మత్తులు, చేతిపంపుల మరమ్మతులు, మోటార్లు, స్టాటర్ల మరమతులపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో ఏటూరునాగారం డీఈఈ వెంకట సతీష్, ఏఈఈ శ్రీనివాసరావు, పంపు ఆపరేటర్లు, పంచాయితీల సిబ్బంది వున్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ జన్మదిన వేడుకలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడారు. దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు తన మార్కును చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తిగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు మైస సురేష్ కుమార్, ఎద్దు సత్యనారాయణ, కౌన్సిలర్లు సుధీర్ ,రామకష్ణ మహమ్మద్ అప్సర్ ,పోశాల వెంకన్న, మహమ్మద్‌అన్వర్ ,పులి శ్రీను, చిటూరి రాజు తో పాటు తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

వెంకటాపూర్ ఎంఈవోగా తాళ్లపల్లి ప్రభాకర్

నవతెలంగాణ-ములుగు (వెంకటాపూర్)

వెంకటాపూర్ మండల విద్యాశాఖాధికారిగా తాళ్లపల్లి ప్రభాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్‌కు మండల ఉపాధ్యాయ సంఘాలు, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సీనియర్ ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలుతెలిపారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ అందరి సహకారంతో ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం కషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షులు రాజయ్య, ప్రధాన కార్యదర్శి కమలాకర్, టీయు మండల అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి విష్ణు, టీటీయూ జిల్లా అధ్యక్షులు సర్వర్ అహ్మద్, ఎస్సీ, ఎస్టి జిల్లా అధ్యక్షులు జనగాం బాబురావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి.రాధిక, చంద్రశేఖర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్ వినియోగించుకోవాలి

నవతెలంగాణ-గీసుగొండ

సెప్టెంబర్ 28న అన్ని అదాలత్‌లలో జాతీయలోక్ అదాలత్ నిర్వహి స్తోందని కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం పొందవచ్చని ఎస్‌హెచ్‌వో జీ బాబులాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పగ ప్రతీకారంతో సాధించేది ఏమీ లేదని కక్షిదారులు కేసులను పరిష్క రించుకోవాలని సూచించారు.అన్ని సివిల్ కేసులు,భూ వివాదాలు, విభజన/ఆస్తి వివాదాలు,కార్మిక వివాదాలు, సంక్లిష్టమైన క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవాలన్నారు.

వీరనారి ఐలమ్మ జయంతి వేడుకలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

వీరనారి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రజాకార్లను తరిమి కొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతిని పురస్కరించుకొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట రజక కుల పెద్ద చాపర్తి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్, మర్రి మధుకర్, విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి మడుప రాజు, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ఎడ్ల కుమార్, ఎడ్ల మల్లయ్య వివిధ సంఘాల నాయకులు సిద్ధ సాయి, వంశీ ప్రసాద్, నవీన్, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

నెక్కొండ : భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఎదురొడ్డి పోరాటం చేసిన వీర వనిత చిట్యాల ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని నెక్కొండ పట్టణ రజక సంఘం నాయకులు అన్నారు. నెక్కొండలో వీరనారి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలను నెక్కొండలోని హైస్కూల్ కూడలిలో నెక్కొండ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆమె సేవలను కొనియాడారు. ఐలమ్మ జయంతి సందర్భంగా అరటిపండ్లను ప్రయాణికులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రామారపు వీరస్వామి,



రామారపు రాము, రామారపు విజేందర్, రాము రామారపు, రామారపు సుమన్, బొడ్డుపల్లి రాజు, పొట్లపల్లి సురేష్, కోడూరి నాగరాజు, బండి రామస్వామి, లింగయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

గీసుగొండ : మండలం కేంద్ర గ్రామ పంచాయితీ ఆవరణంలో వీరనారి ఐలమ్మ 129 వ జయంతి పురస్కరించుకొని ఐలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఛాపర్తి కుమారస్వామి. మండలంలోని ఎలుకుర్తి గ్రామంలో తెలంగాణ రజక రిజర్వేషన్ జిల్లా అధ్యక్షులు ఐలోని అభిషేక్ ఆధ్వర్యంలో దత్తాత్రేయ మడేళ్లయ్య పరపతి సంఘం ఆవరణంలో ఘనంగా అయిలమ్మ 129వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం నాయకులు సత్యనారాయణ,మల్లేశం,గిరి, శంకర్, పెద్ద తిరుపతి, అశోక్, తిరుపతి, మహేష్, శివ ,నవదీప్, ఆదిత్య పాల్గొన్నారు.

విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నెక్కొండ

ఈ నెల 27న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగే విద్యార్థి మహాగర్జన హలో విద్యార్థి- చలో హైదరాబాద్ కార్యక్రమం జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బానోత్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. నెక్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలోని విద్యార్థి మహాగర్జన వాల్ పోస్టర్లను విడుదల చేసారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్ షిప్లను, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపాలని, రాష్ట్రవ్యాప్తంగా డీఈవో, డిప్యూటీ డీఈవో, ఎంఈఓ పోస్టులను భర్తీ



చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సంతోష్, రాకేష్, అమర్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటిడిఏ)

పోషణ అభియాన్ కార్యాచరణలో భాగంగా కన్నాయిగూడెం పిహెచ్‌సిలో గురువారం సీడీపీఓ ప్రేమలత మెడికల్ ఆఫీసర్ గిరి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. అతి తీవ్ర లోప పోషణ, తీవ్ర పోషణ లోపం ఉన్న చిన్నారులను గుర్తించి బరువులు చూసి హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. గర్భిణీ, బాలింతలకు పోషణ మాసం నిర్వహించి బాలామతం ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి ఎస్ రమణ, ఐసిడిఎస్



సూపర్ వైజర్లు పుష్పావతి, శ్రీవిద్య ఏఎన్ఎం కవిత, ఆశ వర్కర్, అంగన్వాడీ టీచర్లు సుగుణ, అనిత, రజిత, గ్రామస్థులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-వాజేడు

కులం పేరుతో దూషిస్తూ నీచంగా దుర్భాషలాడుతూ, దళిత మహిళలను అవమానించిన వారిపై పోలీసు అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, మాదిగ జాగతి సంఘం జిల్లా నాయకులు సాంబశివరావు డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం సమావేశంలో నాయకులు కొండగొర్ల రాజేష్ మాట్లాడుతూ దళిత బాధితులకు అండగా ఉంటామన్నారు. వాజేడు మండలంలో దళిత సామాజిక వర్గానికి చెందిన వారిని అదే గ్రామానికి చెందిన మైనార్టీ వర్గానికి చెందిన వ్యక్తి, కులం పేరుతో దూశించి, అవమాన పరిచడమే కాకుండా లైంగిక వేధింపులకు గురి చేశారని, ఎదురు ప్రశ్నించిన పాపానికి నోటికి వచ్చినట్లు దూషిస్తూ, అసభ్య పదజాలాలతో అవమాన పరచినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాడి రాజు, ఎష్కరి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



నల్లబ్యాడ్జీలతో నిరసన

నవతెలంగాణ-వాజేడు

సంబంధం లేని విషయాలతో నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల ఎంపీడీఓ, ఇరువురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ ఉద్యోగం నుంచి ఒకరిని తొలగిస్తూ, మరొకరిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ గురువారం మండలంలోని జీపీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎంపీడీఓ విజయకు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కార్తీక్, అశోక్, రమేష్ ప్రసాద్, కమలాకర్, సరిత, శిరీష పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-మంగపేట

రవాణా సౌకర్యం లేని ఏజెన్సీ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు రాజమల్ల సుకుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. దశాబ్దాలుగా బస్సు సౌకర్యం లేని గ్రామాలు మండలంలో అనేకం ఉన్నాయని, అక్కినేపల్లి, మల్లారం, కత్తిగూడెం, దోమడ, నిమ్మగూడెం, సంగంపల్లి, చింతకుంట, వాగోడుగూడెం, కోమటిపల్లి వంటి గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని తెలిపారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. వెంటనే మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపి బస్సు సౌకర్యం లేని గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని సుకుమార్ కోరారు.

ధర్నాను జయప్రదం చేయాలి :జేఏసీ

నవతెలంగాణ-మంగపేట

ఐటీడీఏ ఏటూరునాగారం పరిధిలోని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల పదోన్న తులు, బదిలీల్లో జరిగిన అవకతవకలకు నిరస ˊనగా టీడబ్ల్యూ టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 28న చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని జేఏసీ టిఎస్ యూటీఎఫ్ నాయకులు గొప్ప సమ్మారావు, టిడబ్ల్యూటియు నాయకులు పొదెం కష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఏం మేరకు వారు గురువారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగి స్తామని,ఈ విషయంలో ఉపాధ్యాయులంతా స్పందించి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పోరిక సర్వన్‌కుమార్, ములుకాల వెంకటస్వామి పాల్గొన్నారు.



నేడు చలో హైదరాబాద్ విద్యార్థి మహాగర్జన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నేడు చలో హైదరాబాద్ విద్యార్థి మహాగర్జనను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు నిర్వహించే చలో హైదరాబాద్ విద్యార్థి మహాగర్జన గోడ పత్రికను ఆవిష్కరించారు. కుమ్మరి రాజు మాట్లాడుతూ... విద్యాశాఖ మంత్రిని నియమించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని కోరారు. ప్రైవేట్ యజమాన్యాలు విద్యార్థులపై వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారని, డబ్బులు కట్టలేని విద్యార్థులు చదువు మధ్యలోనే మానేసి పనులకు వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. జిల్లా కేంద్రంలో ఎస్ఎంఎస్ హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించాలన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు సొంత భవనాలు తక్షణమే నిర్మించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. కేజీబీవీ హాస్టల్స్ లో విద్యార్థులకు కనీస మౌలిక సౌకర్యాలు లేవని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కోరారు. పెండింగ్ డైట్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోమాస నరేష్, జిల్లా కమిటీ సభ్యులు సూర్య, కాలేజీ కమిటీ సభ్యుడు మహేష్, నవీన్, ఆది, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సతీష్ పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన దాసారపు రాజయ్య, రేణిగుంట సారమ్మ ఇటీవల మతిచెందారు. బాధితకుటుంబాలను గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు దాసరపు సదానందం, బండి రవీందర్, ఉపాధ్యక్షుడు మాదం కొమరయ్య, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాంపల్లి వీరేశం ,చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లబెల్లి విజేందర్, యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రాథమిక సహకార సంఘంలో మహాజనసభ

నవతెలంగాణ-గణపురం

నేడు గణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సమావేశం నిర్వహిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలం లోని రైతులు. పాలకవర్గ సభ్యులు, సంఘ సభ్యులు, పుర ప్రముఖులు హాజరు కావాలన్నారు.

మిత్రుడి కుటుంబానికి రూ.50 వేల ఆర్థికసాయం

నవతెలంగాణ- కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన కాడబోయిన విజయ్ రైల్వే ఉద్యోగిగా పని చేస్తూ ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్య చేసుకున్నాడు. విజయ్ కుటుంబానికి మిత్రులు, ప్రభుత్వ ఉద్యోగులు రూ.50వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగ సంఘం అధ్యక్షులు సార లాలు, వెంకన్న, బాలాజీ నాయక్, చిర్ర శ్రీధర్, చెలగోల అనిల్, నిమ్మనగోటి అనిల్, కుమారస్వామి, కాడబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 30న చలో ఉస్మానియా : పీడీఎస్‌యూ

నవతెలంగాణ-తొర్రూరు



పీడీఎస్‌యూ 50వ ఆవిర్భావ వేడుకలను సెప్టెంబర్ 30న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహిస్తున్నారని, విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు గుగులోతు నందీశ్వర్ అన్నారు. గురువారం తొర్రూరులోని వివిధ విద్యాసంస్థల ఛలో హైదరాబాద్ కార్యక్రమం పట్ల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాక విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల సమస్యలు పరిష్కరించాలని, ఇందుకు తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. నేటికీ విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం దారుణమన్నారు. ఈ నెల 30న చర్చించి భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలను చేపట్టేందుకు సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్సి డివిజన్ కార్యదర్శి భూక్య రామ్ చరణ్, నరేందర్, సురేష్, వెంకన్న, మహేందర్, చిరంజీవి, నవీన్, అఖిల, లక్ష్మి, మమత, సరిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-కొత్తగూడ



గాంధీ జయంతి పురస్కరించుకొని ముందస్తుగా మండలంలోని ప్రభుత్వ గిరిజన మోడల్ స్పోర్ట్స్ పాఠశాలలో గురువారం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు రేగా పాపయ్య మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయులు డి సారయ్య సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో కళాశాల ఆంగ్ల అధ్యాపకులు అరుణ్ ప్రభాస్, వి రాజమ్మ, వాసం వీరాస్వామి, సుబ్బారావు, అల్లెం వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి : పీఆర్ టీయూ

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉపాధ్యాయ ఉద్యోగులకు శాపంగా మారిన 317 జీఓ రద్దు కోసం అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఐక్యమై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పీఆర్‌టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ప్రకటనలో తెలిపారు. కమిటీ నివేదికను ప్రభుత్వం పరిశీలన చేయాలని, కమిటీ అంటే కాలయాపన అనే భావన ఉద్యోగుల్లో రాకుండా ఉండాలంటే అక్టోబర్ 2 గాంధీ జయంతిన జీఓ రద్దు చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఏడాది గడిచినా నేటికి ఇచ్చిన హామీ పరిష్కారం కాలేదని అన్నారు. ఈ జీవో వల్ల సుదూర ప్రాంతాలకు వెళుతూ,ఎన్నో కుటుంబాలు మానసిక వేదనకు గురవుతున్నారని అన్నారు. స్థానికత కోల్పోయి చాలా మంది ఉద్యోగులు మృతిచెందారని అన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి స్థానికత వలన నష్టపోయిన అందరికీ న్యాయం చేయాలని అన్నారు.

రామాలయంలో అన్నదానం

నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ (బంగ్లా)శ్రీ సీతారామాంజనేయస్వామి దేవస్థానంలో గురువారం అర్చకులు సుదర్శన్ బట్టార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్య క్రమంలో మాజీ ఉపసర్పంచ్ గంట్ల రంగారెడ్డి, వెంపటి వెంకటేశ్వర్లు, ఉల్లి శ్రీనివాస్, గుండ్రాల సీతారామయ్య, గర్రెపల్లి జానకి రామయ్య, వెంపటి కష్ణమూర్తి, బోనగిరి సత్యనారాయణ, గూడూరు నాగేశ్వరరావు, నరసయ్య, నగేష్ పాల్గొన్నారు.

వార్డు సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-తొర్రూరు



పన్నుల వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కరించడంలో కూడా ఉండాలని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి కే యాకయ్య అన్నారు. గురువారం మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్యకు, మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండవ వార్డులోని నాగేశ్వర రావు నగర్‌లో రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే రోడ్డు మంజూరు చేయించాలని కోరారు. ఎనిమిదేండ్ల కిందట ఇండ్ల నిర్మాణాలు చేసుకున్నప్పటికీ నేటికీ రోడ్డు సౌకర్యం, డ్రైనేజీ లేదన్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేక పక్కనే ఉన్న బీసీ హాస్టల్, ఇతర స్థలాల నుంచి వచ్చే వ్యర్థ మురుగు నీటి వల్ల రోడ్డు కొట్టుకుపోతోందన్నారు. కంటాయపాలెం నుండి అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లతో రోడ్డు మరింత అధ్వానంగా మారుతోందన్నారు. ఇసుక ట్రాక్టర్లు రాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. రెండవ వార్డ్ లోని రాజేశ్వరరావు నగర్ కాలనీ విషయంపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి ప్రత్యేక నిధులు కేటాయించి సీసీ రోడ్డు, విద్యుత్ స్తంభాలు మంజూరు చేయించి ఆదుకోవాలని కోరారు. మున్సిపల్ చైర్మన్, మేనేజర్ కట్ట స్వామి స్పందించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వచ్చే బడ్జెట్‌లో సీసీ రోడ్డు మంజూరు చేయించేలా ప్రత్యేక చొరవ చూపుతామని హామీనిచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు జమ్మల శ్రీనివాస్, పట్టణ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, నగేష్, యాకన్న, నాగేశ్వరరావు కాలనీ వాసులు వెంకట్ రెడ్డి, మంగీలాల్, రమేష్, దేవేందర్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ కొత్త లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నిట్ రసాయన శాస్త్ర విభాగపు రిటైర్డ్ ప్రొఫెసర్ కొత్త లక్ష్మారెడ్డి కోరారు. తొర్రూరు ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన పర్యావరణ, ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత పాటిస్తేనే మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందన్నారు. పర్యావరణాన్ని కాపాడుకుంటేనే ముందు తరాలకు మనుగడ ఉంటుదన్నారు. మూఢవిశ్వాసాలు వీడాలన్నారు. జనవిజ్ఞాన వేదిక తరపున మూఢనమ్మకాలపై మహబూబాబాద్ ప్రాంతంలో అనేక చైతన్య కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం విశ్రాంత అటవీశాఖాధికారి పురుషోత్తం మాట్లాడుతూ... పర్యావరణ కాలుష్యం కారకాలు, నివారణ పట్ల వివరించారు. తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ జిల్లా కోఆర్డినేటర్ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ లింగంపెల్లి దయానంద్ మాట్లాడుతూ పర్యావరణం, మూఢనమ్మకాలపై నిరంతరం ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి జనం విజ్ఞాన వేదిక కృషి చేస్తుందన్నారు. విజ్ఞానాన్ని పెంచుకొని ,పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జల్లా లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్లాస్టిక్ వస్తువుల వల్ల కలిగే నష్టాలపై ప్రదర్శించిన నాటికను తిలకించి విద్యార్థులను అభినందించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం మరియు ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీ ,డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వీరస్వామి, ఉపాధ్యాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, బ్రహ్మానందరెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు యాకస్వామి, చంద్రమౌళి, వందన, జ్యోతి, కే. జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నిట్ రసాయన శాస్త్ర విభాగపు రిటైర్డ్ ప్రొఫెసర్ కొత్త లక్ష్మారెడ్డి కోరారు. మండల పరిధి మునిగలవేడు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పర్యావరణ, ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న అధ్యక్షతన సదస్సు ఏర్పాటు చేశారు. విశ్రాంత అటవీ శాఖ పురుషోత్తంతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ నిషేధం, పర్యావరణ పరిరక్షణపై వివరించారు. ప్రతి పాఠశాలలో గ్రీన్ క్లబ్ ,సైన్స్ క్లబ్ ,కంపోస్ట్ గుంత ఉండాలని సూచించారు. విద్యార్థులు ప్లాస్టిక్ వస్తువుల వల్ల కలిగే నష్టాలపై ప్రదర్శించిన నాటికను తిలకించి విద్యార్థులను అభినందించారు. వ్యాసరచన పోటీ ,డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు కే యాదగిరి, జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు యాకన్న, ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి , రామస్వామి , సలీం , భవాని ,సుదర్శన్ ,మోహనా చారి , మురళీకష్ణ, వెంకటేశ్వర్లు, యాకయ్య, రంజిత్ కుమార్, నాగరాణి ,అమర్, ప్రసాద్ రావు, బోధనేతర సిబ్బంది వెంకట్ రాములు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మహదేవపూర్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28న జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని మహాదేవపూర్ తాసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, డిప్యూటీ తాసిల్దార్ కష్ణ, మండల పారా లీగల్ వాలంటర్ (పీఎల్‌వీ) చీర్లవంచ రజని తెలిపారు. మండల కేంద్రంలోని గురువారం తహసీల్దార్ కార్యాలయం, గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్టులో రాజీ పడదలచిన కేసులు సివిల్, క్రిమినల్ కేసులు ఎక్సైంజ్, భార్యాభర్తల కేసులు, యాక్సిడెంట్ కేసులు లోక్ - అదాలత్ ద్వారా సత్వర న్యాయం అందుతుందని అన్నారు. కేసుల్లో రాజీమార్గాన్ని ఎంచుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రహ్లాద్‌రాథోడ్, డీటీ కృష్ణ, పీఎల్‌వీలు సందీప్, లక్ష్మీనారాయణ,వెంకటేష్ పాల్గొన్నారు.

వరద బాధితులకు సామగ్రి అందజేత

నవతెలంగాణ-గార్ల

జిల్లాలోని నెల్లికుదురు మండలం రావిరాల గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదనీటి ముంపునకు గురై సర్వం కోల్పోయిన బాధితులకు మండలానికి చెందిన గ్రామీణ వైద్యుల సంఘం అధ్వర్యంలో గురువారం వంట సామాగ్రి ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు గౌరోజు రవీంద్ర చారి మాట్లాడుతూ వరదనీటి లో బిసి,ఎస్సీ కాలనీలో ప్రజలకు చెందిన పశువులు, గొర్రెలు, మేకలు,ఇంట్లో ఉన్న వస్తువులు వరదనీటి ప్రవాహం కు కొట్టుకొని పోయి నిరాశ్రయులుగా మిగిలిన వారికి అండగా నిలిచేందుకు సహాయం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు గోళ్ళ మాధవరావు, మండల అధ్యక్షులు ఎస్ శేషగిరి,కె. కొండలరావు, జిలాని,వెంకటేశ్వర్లు, శ్రీధర్ బాపనయ్య, శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

మానుకోటలో 30వ తేదీన జాబ్ మేళా

నవతెలంగాణ-మహబూబాబాద్

భారత్ ఫైనాన్షియల్ ఇంక్లుజన్ లిమిటెడ్‌లో అర్హత కలిగిన నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగవకాశాలను కల్పించేందుకు 30వ తేదీన జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనా అధికారి టి రజిత ప్రకటనలో తెలిపారు. లోన్ ఆఫీసర్‌కు ఇంటర్, డిగ్రీ తో పాటు బైక్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉడాలని అన్నారు. వారి విద్యార్హతకు అనుగుణంగా అవకాశం కల్పిస్తారని తెలిపారు. ఈ పోస్టులకు 18 సంవత్సరాల నుండి 28 సంవత్సరాల మధ్య ఉన్న అభ్యర్థులు అర్హులన్నారు. అర్హత,ఆసక్తిగల అభ్యర్థులు 30 తేదీన జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జరిగే జాబ్ మేళాకు విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తో హాజరు కావాలని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

నవతెలంగాణ-చిట్యాల

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నైన్ పాక మండల ప్రాథమిక పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు పాముకుంట్ల తిరుపతయ్య అన్నారు. గురువారం మండలంలోని నైన్‌పాక గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో వాసవి క్లబ్ రామలింగేశ్వర-చిట్యాల ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాముకుంట్ల తిరుపతి పర్యావరణ పరిరక్షణపై పలు సూచనలు చేశారు. వాసవి క్లబ్ రామ లింగేశ్వర స్వామి చిట్యాల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో పది వేల విత్తన బంతులను వాసవి క్లబ్ అధ్యక్షులు కొమురవెల్లి సంతోష్ ఆధ్వర్యంలో చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదానందం, శ్యామ్ సుందర్,అనిల్ గవాస్కర్,హసీన మేడం, ఇక్రా మొయిద్దీన్, వాసవి క్లబ్ క్యాబినెట్ అడిషనల్ ట్రెజరర్ నూక కష్ణ,జోన్ చైర్మన్ చిన్నాల రమేష్,వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి నగునూరి వెంకటేశ్వర్లు, జిల్లా మాజీ కోశాధికారి తణుకు శ్రీనివాస్,చిట్యాల మండల యూత్ అధ్యక్షుడు నూక రాజు, చిన్నాల సాయి పాల్గొన్నారు.

అక్రిడేషన్ కార్డుల కాలపరిమితి పొడిగింపు

జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి ఈ నెలాఖరులోగా ముగుస్తున్నందున, వ్యవధిని అక్టోబర్ 1వ తేదీ నుండి డిసెంబర్ నెలాఖరు వరకు(3) నెలల పాటు పొడిగిస్తూ గురువారం సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేసినట్లు డిపిఆర్ఓ శ్రీనివాస్ తెలిపారు. డిసెంబర్ 2024 నెలాఖరు వరకు పొడిగించిన అక్రిడిటేషన్ కార్డుల యొక్క రెన్యూవల్ స్లిప్పులు ఈ 28వ తేదీ నుండి జర్నలిస్టులకు డిపిఆర్వో కార్యాలయం నుండి జారీ చేస్తామని డిపిఆర్ఓ తెలిపారు.

శానిటేషన్ కిట్ అందజేత

నవతెలంగాణం-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని బెగుళూరు గ్రామంలో గురువారం స్వేచ్ఛ హీ సేవాలో బాగంగా గ్రామపంచాయతీ లో పారిశుద్ధ్య సిబ్బంది కి సానిటేషన్ కిట్ అందజేశారు. పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రతపై పై ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి, దామోదర్ అంగన్ వాడీ ఉపాధ్యాయులు నాగలక్ష్మి సుశీల సుజాత ఆశవర్కర్స్ పాల్గొన్నారు.

28నమెగా లోక్ అదాలత్...

రణం కంటే రాజీ నయం..

పార లీగల్ వాలంటీర్ గొడిశాల రమేష్

నవతెలంగాణ- రేగొండ

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ఆవరణంలో ప్రజలకు న్యాయం జరిగే విధంగాజిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలోఈ నెల 28 వ తేదీన నిర్వహించే మెగాలోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని గురువారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ రేగొండ మండల పారా లీగల్ వాలంటీర్ గొడిశాల రమేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన రేగొండ పోలీస్ స్టేషన్ ఆవరణంలో ప్రజలను ఉద్దేంచి మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులు,సివిల్, క్రిమినల్ కేసులు ఎక్సైజ్,భార్య భర్తల కేసులు యాక్సిడెంట్ కేసుల్లో లోక్ అదాలత్ ద్వారా కాలయాపన కాకుండా సత్వర న్యాయం అందించడం జరుగుతుందని, ప్రజల అందరు ద్వేష భావాలను తగ్గించుకుని, కేసుల్లో రాజీ మార్గాన్ని ఎంచుకోవాలని, రణం కంటే రాజీనయం అని తద్వారా విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందని అన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వాడుకుని పెద్ద సంఖ్యలో కేసులు రాజీ చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండలంలోని ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాగరాజు పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్

నవతెలంగాణ-మహదేవపూర్

ఎమ్మెల్యే నాగరాజు పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ కోరారు. ఎమ్మార్పీఎస్ మండలం నాయకులతో కలసి ఆయన గురువారం స్థానికంగా మాట్లాడారు. ఎస్సీల వర్గీకరణ తీర్పు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కించపరిచేలా మాట్లాడడం సరికాదని అన్నాడు. కేవలం మాలల ఓట్లు వేస్తే గెలిచానని బహిర్గంగా పేర్కొనడం సరికాదన్నారు. వర్ధన్నపేటలో సంఖ్య కేవలం 6000 మాత్రమే అని మాదిగలు 60 వేలమంది మెజార్టీ పీపుల్స్ ఉన్న కూడా అవహేళన చేస్తూ మాట్లాడితే నాలిక చిరేస్తామని ఇప్పటివరకు తమ వైఖరి మానుకోవాలని స్వతంత్రం వచ్చి రాజ్యాంగంలో అమలైన కానీ నుండి మాలలు అట్రాసిటీ కేసులు పెట్టలేదని కేవలం ఒక వర్గమే పెడుతుందని మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తక్షణమే ఇలాంటి వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజు పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అయనవెంట మండల అధికార ప్రతినిధి మంథని రవితేజ, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల సదానందం, టౌన్ ప్రధాన కార్యదర్శి లింగాల సాగర్ తదితరులు ఉన్నారు.



'అమ్మ కోసం' యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లాలో పని చేస్తున్న ఏ.ఎన్.ఎం లు అమ్మ కోసం యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. గురువారం ఐడిఓసికార్యాలయం లోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏఎన్ఎంలతో సమావేశం నిర్వహించి అమ్మకోసం యాప్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. డీఎంహెచ్ఓ మధుసూదన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ఏఎన్ఎం అమ్మ కోసం ఆప్ ను డౌన్లోడ్ చేసుకొవలని అమ్మకోసం యాప్ ద్వారా హైరిక్స్ గర్భిణీ స్త్రీల మేనేజ్మెంట్ ప్రోటోకాల్స్ తెలియజేస్తున్నామన్నారు. ప్రతి 20రోజులకు ఒకసారి ఈ యాప్ ద్వారా వివరాలు తెలియజేస్తారన్నారు. గర్భిణుల ఎదుర్కొంటున్న ఆరోగ్య సమ్యలపై ప్రతి 20 రోజులకు ఒకసారి ఈ యాప్ ద్వారా ఏఎన్ఎం లకు తెలియజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో యాప్ ట్రెనింగ్ డాక్టర్ రోహిణి డాక్టర్ మౌనిక, పిఓఎంసి హెచ్ డాక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.

స్వచ్ఛత హై సేవా వారోత్సవాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐటిసిఎంఎస్ కే భద్రాచలం సహకారంతో ఎఫర్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 'స్వచ్ఛత హీ సేవ - 2024" కార్యక్రమం నిర్వహించారు. ఎఫర్ట్ సంస్థ కోర్డినేటర్ రమేష్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని అన్నారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేపించారు. అనంతరం విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, కష్ణవేణి, సదయ్య విజయచందర్, నర్సింహారెడ్డి, సత్యనారాయణ, శ్రీవిద్యా ఎఫర్ట్ సంస్థ సమన్వయ కర్త రమేష్, నాగెల్లి దాసు, సోషల్ వర్కర్ ఇమామ్ అలీ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నూతన మార్పులు తీసుకురావాలి

కాంప్లెక్స్ స్కూల్ సమావేశం

నవతెలంగాణ -మరిపెడ

విద్యా విధానంతో వస్తున్న టెక్నాలజీతోపాటు విద్యార్థులలో నూతన మార్పులు తీసుకురావాలని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. గురువారం మరిపెడ మున్సిపాలిటీలోని జడ్పీహెచ్ఎస్ ఇంగ్లీష్ సబ్జెక్టు యూపీ కాంప్లెక్స్ లెవెల్ సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు అధ్యక్షత వహించారు. విద్యార్థులకు ఆంగ్ల భాషపై పట్టు సాధించగలిగేలా బోధన చేస్తే, వారు ప్రపంచంలో ఎక్కడైనా జీవించగలుగుతారని కొనియాడారు. ఈ సమావేశంలో స్టేట్ రిసోర్స్ పర్సన్‌గా బయగాని రామ్మోహన్, ఆంథోనీ డిసౌసా సమావేశంలో ఆంగ్ల బోధనలో మెళుకువలు, ప్రశ్నాపత్రాల తయారీ, నూతన ఉన్నతి, లక్ష్య ఆవిష్కృత బోధనా విధానాలపై బోధన చేశారు. ఈ సమావేశంలో రిసోర్స్ పర్సన్ గుగులోతు మంగు, ఉపాధ్యాయులు దేవుల, లచ్చు, నెహ్రు, లింగ నాయక్, రవి, మంగీలాల్, జైపాల్ రెడ్డి, శ్రీలత, సునీత, చిన్నగూడూరు, మరిపెడ , నరసింహులపేట,మండలాల నుండి పలువురు హాజరయ్యారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

నవతెలంగాణ-పెద్దవంగర

మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్స్ గురువారం పంపిణీ చేశారు. యూత్ ఫర్ సేవా సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో 20 మంది విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుధారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పట్టుదలతో చదివి, గరిష్ఠ స్థాయిలో పాఠశాల నుండి ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, గౌరీ శంకర్, సత్యం, రమేష్, కర్నాకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

సొసైటీ కార్యాలయంలో నేడు మహాజన సభ

నవతెలంగాణ-బయ్యారం

ఈ నెల 27 వ తారీకు శుక్రవారం రోజున మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మహాజన సభ నిర్వహించడం జరుగుతుందని సంఘ అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి తెలిపారు. సొసైటీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఈ మహాజనసభలో రాబోయే ఆరు నెలల్లో చేయాల్సిన కార్యక్రమాల పై సభ్యుల సూచనలు, సలహాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కావున రైతులందరూ సకాలంలో అధిక సంఖ్యలో హాజరై బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ మహాజన సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జిల్లా యాదవ సంఘం నాయకుల పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపురం మండల కేంద్రం చెందిన ములకల నాగమణి ఇటీవల అనారోగ్యంతో మతిచెందింది. గురువారం బాధిత కుటుంబ సభ్యులను జీఎంపీఎస్ అధ్యక్షులు చేవూరి ఓదెలు యాదవ్, జిల్లా నాయకులు అక్కల బాపుయాదవ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

నేటి వరకు దరఖాస్తులు అందజేయాలి

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ జిల్లా షెడ్యూల్ కులముల సహకార అభివద్ధి కార్పొరేషన్ ద్వారా మహాదేవపూర్ మండలంలోని చంద్రుపల్లి గ్రామపంచాయతీకి ఎస్‌సి కార్పొరేషన్ యూనిట్లు 100 మంజూరయ్యాయి. ఎస్సీలు మాత్రమే భూమిలేని నిరుపేదలు, సన్న చిన్న కారు రైతులు అర్హులని యూనిట్ ధర రూ.లక్ష అని నేటి వరకు దరఖాస్తులు సంబంధిత గ్రామ కార్యదర్శికి అందజేయాలని ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం గ్రామసభ నిర్వహించి ఆయన అవగాహన కల్పించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రకియ పారదర్శకంగా చేపడతామన్నారు. ఆదాయ, కుల దవీకరణ పత్రాలతో నిర్దేశిత దరఖాస్తు ఫారమ్ పూర్తి చేసి అందజేయాలన్నారు. ఇప్పటికే సుమారు 41 దరఖాస్తులు స్వీకరించినట్టు చెప్పారు. చంద్రుపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి సురేష్, ఇతర గ్రామ పంచాయతీ కార్యదర్శులు మంజూరు నవాజుద్దీన్, రమేష్ పాల్గొన్నారు.

కేటిఆర్ సేన మండల అధ్యక్షులుగా కర్రే ప్రవీణ్

నవతెలంగాణ-గణపురం

కేటిఆర్ సేన గణపురం మండల అధ్యక్షులుగా కర్రే ప్రవీణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్ ఆదేశాలతో జిల్లా కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి అధ్వర్యంలో నియోజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు అధ్యక్షన గణపురం మండల అధ్యక్షులు గా కర్రె ప్రవీణ్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కేటిఆర్ సేన సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు జన్నె శ్రీకాంత్ ,సురెష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రేణుక చౌదరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బయ్యారం

రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుక చౌదరిని గురువారం కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు వడ్లమూడి సురేష్, మండల నాయకులు గోగినేని సీతారామయ్య మర్యాద పూర్వకంగా కలిసి, మండలంలోని కొన్ని సమస్యలను ఆమె దష్టికి తీసుకువెళ్లినట్లు వారు తెలిపారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

9

హనుమకొండ

శుక్రవారం | సెప్టెంబర్ 27, 2024 | www.navatelangana.com

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

విద్యార్థులకు మనస్సుకు హత్తుకునేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని పెద్దకొడపాక కాంప్లెక్స్ హెచ్ఎం మాలోతు. సారయ్య అన్నారు. మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రాథమికోన్నత స్థాయి (యూపీ లెవెల్) తెలుగు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి వంశీ, ఆర్పీలు రాజు, మాధవి, సుధారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాయంపేట ఎంఈఓ గా బిక్షపతి

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల విద్యాశాఖ అధికారిగా జి. బిక్షపతిని నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి ఉత్తర్వులు జారీ చేశారు. శాయంపేట ఇన్చార్జి ఎంఈఓగా ఎస్.రమాదేవి కొనసాగుతున్నారు. ఆమె స్థానంలో గంగిరేణి గూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రేడ్ -2 గెజిటెడ్ హెచ్ఎం జి. బిక్షపతిని నియమిస్తూ డీఈవో ఉత్తర్వులు జారీ చేయగా బిక్షపతి బాధ్యతలు స్వీకరించారు. ఎంఈఓను ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయులు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

30న జరిగే ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-కమలాపూర్



ఈనెల 30న జరిగే ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ పుల్ల శ్రీనివాస్ కోరారు. గురువారం మండల కేంద్రంలో పుల్ల ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30 తేదీన ఉదయం 10 గంటల నుండి 3 గంటల వరకు కమలాపూర్ కొత్త బస్టాండ్ ఆవరణలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోగులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలతో పాటు మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ ఉచిత క్యాంపుకు డాక్టర్లు సంధ్య రాణి ఎండి డిజిఓ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ వెంకట్ రెడ్డి ఆర్ఎంఓ, డాక్టర్అనిల్ కుమార్ కడియాలజిస్ట్ డాక్టర్ అశోక్ కుమార్ జనరల్ ఫిజియన్, డాక్టర్ రణధీర్ ఆర్థోపెడిక్ డాక్టర్ అభిజాన్, డాక్టర్ జన్నూ మార్టిన్ బిడిఎస్ , డాక్టర్ పొన్నం శ్రీనివాస్ ఎండి ఎస్, భద్రకాళి డెంటల్ స్పెషలిస్ట్ సిబ్బంది పాల్గొననున్నారు.మండల ప్రజలు ఈ అవకాశం ఉపయోగించుకొని తమ ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. ఉచిత ఆరోగ్య శిబిరం యందు రక్త పరీక్షలు, షుగర్, బీపీ, ఈసీజీ, 2డీకే పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్ల కిషన్, పుల్ల కొమురయ్య, పుల్ల రామస్వామి , పుల్ల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓగా రాజేష్ కుమార్

నవతెలంగాణ-దామెర

మండలంలో గత నాలుగు సంవత్సరాలుగా ఎంఈఓ ఇన్చార్జి పాలనలోనే ఉండేది ప్రస్తుతం ఇటీవల ప్రతి మండలానికి ఎంఈఓ లను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో దామెర జడ్పీహెచ్ఎస్ లో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వర్తిస్తున్న ఎల్ రాజేష్ కుమార్ ను పూర్తి కాలపు ఎంఈఓగా నియమించడంతో ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ నేపథ్యంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్వాడీ పోషకాహారం ఎంతో ఆరోగ్యం

నవతెలంగాణ-నడికూడ

వరికోల్ గ్రామంలో పోషక మాసం సందర్భంగా తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలు తీసుకోవలసిన పోషకాహారం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజారాణి పాల్గొని సప్లమెంటరీ ఫీడింగ్ గురించి అలాగే గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, తల్లులకు, కిశోర బాలికలకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరోజ, కార్యదర్శి నాగరాజు, అంగన్వాడీ టీచర్లు పూలా రాణి, రజిత, సుమలత, రజిత, ఆశాలు సునీత, కోమల, రమ, సమ్మక్క, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోను కలిసిన బీఎస్యు నాయకులు

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట ఎంపీడీవో ఫణీ చంద్రను గురువారం ఆయన ఛాంబర్లో బహుజన స్టూడెంట్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించారు. మండల పరిధిలోని సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్ యు మండల అధ్యక్షులు పెంబర్తి భరత్ చంద్ర, నాయకులు పెంబర్తి వినయ్, రమేష్ పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు దూదిపాల తిరుపతిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా, గురువారం రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి సందర్శించి పరామర్శిం చారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మనో ధైర్యంగా ఉండాలని ధైర్యాన్ని ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన దూదిపాల ఆదిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఆయన వెంట పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు చల్ల నరసింహారెడ్డి, వంగాల నారాయణ రెడ్డి, కట్ల మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

బుచ్చయ్యపల్లి అంగన్వాడీలో గ్రీన్ డే

నవతెలంగాణ-హసన్పర్తి

హసన్ పర్తి మండలం బుచ్చయ్యపల్లి గ్రామంలో ప్రతి ఒక్కరు పచ్చదనం అందించే ప్రకతి వనరుల గురించి తెలుసు కోవాలని అంగన్వాడీ టీచర్ మేడిపల్లి రాధిక సూచించారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ బుచ్చయ్య పల్లి అంగన్వాడీ కేంద్రంలో గురువారం గ్రీన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ మేడిపల్లి రాధిక పోషణ అభియాన్, పోషణ పడవ్ కార్యక్రమంలో పచ్చ దనపై బొమ్మల ద్వారా పిల్లలకు అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గర్భిణీలు,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఫోటోగ్రాఫర్ల చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలోని సిరి ఫోటో స్టూడియో యజమాని తల్లి ఇటీవలే మృతి చెందడంతో గురువారం ఫోటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు రాపోలు రాంబాబు ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు ఫోటోగ్రాఫర్ల సంఘం రూ.13వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సంఘంలోని సభ్యత్వం ఉన్న ఫోటోగ్రాఫర్లకు ఎలాంటి ఆపద ఉన్న ఆదుకునేందుకు ఫోటోగ్రాఫర్ల సంఘం అండగా ఉంటుందని రాంబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కార్యదర్శి గజ్జి రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు పట్వారి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు ఏడవెల్లి వెంకన్న, సలహాదారుడు ఆక్కల రమణశ్రీ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి గ్రామానికి చెందిన కనుకుంట్ల ఐలయ్య అనారోగ్యంతో బాధపడుతూ మతి చెందగా, పాలకుర్తి పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా పనిచేస్తున్న మండలంలోని లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన మారయ్యకు పితవియోగం కలగడంతో గురువారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావులు మతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐలేష్ యాదవ్, బండిపెల్లి మనమ్మ, మజ్జిగ కొమురయ్య, మజ్జిగ శ్రీశైలం, గిలకత్తుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగామ కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని, ఆరోపణలు చేస్తే ఎంతటి వారైనా చట్టానికి అతీధులు కాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జంగిటి విద్యానాద్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రజా నాయకుడు, అపర భగీరధుడు కొమ్మూరి ప్రతాపరెడ్డిపై దుష్ప్రచారం సృష్టించే, పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారికి పార్టీ క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో వేముల వెంకట్ గౌడ్, నీల రమేష్ , జ్యోతి భాస్కర్, నరేష్, మహేందర్,కర్రె నరేష్ లు పాల్గొన్నారు.

రోడ్డు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ధర్నా

నవతెలంగాణ-భీమదేవరపల్లి



ఎలుకతుర్తి నుండి సిద్ధిపేట వరకు నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లేదంటూ సీపీఐ ఆధ్వర్యంలో మండలంలోని కొత్తపల్లి వద్ద ధర్నా రాస్తారోకో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యతలు పాటించడం లేదని అన్నారు. నాసిరకం పనులు చేస్తూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. పనుల్లో జాప్యం జరగడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, నాయకులు మద్దెల ఎల్లేష్, ఊటుకూరి రాములు, సిరా బోయిన కరుణాకర్, మంచాల రమాదేవి, తిరుపతి, మోతే లింగారెడ్డి, మునగాల బిక్షపతి, మర్రివిజయ్, గడ్డం రాజనర్సు, మార్పు కృష్ణారెడ్డి, శనిగరం రాజకుమార్, రావుల తిరుపతి, నిమ్మల మనోహర్, బత్తిని సదానందం, టేకుమట్ల కుమారస్వామి, పంతనం స్వామి, మార్పు సంజీవరెడ్డి, పిట్టల రమేష్ పాల్గొన్నారు.

ప్రజలు, పార్టీకోసం పనిచేసే వారికి మాత్రమే అవకాశం

- అదే కడియం శ్రీహరి మార్క్ రాజకీయం
- త్వరలోనే డిగ్రీ కళాశాల అపవాదు తొలగనుంది
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నిజాయితీగా పనిచేస్తానని పదవులు, పథకాలు, పనుల్లో ఒక్క రూపాయి ఆశించకుండా, గ్రామాల అవసరత, నాయకుల పనితీరును బట్టి అవకాశాలు కల్పిస్తానని పైరవీలు చేస్తూ, ఎక్కడో గాంధీభవన్, ఏఐసిసి నాయకుల చుట్టూ తిరిగితే పదవులు వస్తాయని ఆశ పడే వారికి పదవులు రావని, ప్రజలకు, పార్టీ కోసం పనిచేసే వారికి మాత్రం పదవులు వస్తాయని అదే కడియం శ్రీహరి మార్కు రాజకీయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తేల్చి చెప్పారు. గురువారం నియోజక వర్గ అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక కోసం ప్రత్యేకంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై, తనపై నమ్మకంతో బ్రహ్మండమైన మెజారిటీ అందించారని, ప్రజలకు ఎన్నిచేసిన తక్కువేనని, ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. గడచిన 10 ఏళ్ల కాలంలో నియోజకవర్గంలో ఆశించిన అభివద్ధి జరగలేదన్నారు. రాజకీయం అంటే పదవులు, పనులు అమ్ముకోవడమనే విధంగా రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టించారని ఎద్దేవా చేశారు. ఇదంతా మారాలంటే సమయం పడుతుందని తాను సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ప్రత్యేకంగా తమ నియోజక వర్గ అభివద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరినప్పుడు సానుకూలంగా స్పందించారని నియోజకవర్గం ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో 100 పడకల ఆసుపత్రికి నిధులు కేటాయించాలని, నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు కొన్ని శిథిలావస్థలో ఉన్నాయని ఇంటిగ్రేటెడ్ కార్యాలయ కాంప్లెక్స్ కావాలని, రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టనుందని, రాష్ట్రంలో 33 కాంప్లెక్స్ ల నిర్మాణంలో భాగంగా నియోజకవర్గంకు రానున్నట్లు తెలిపారు. మునిసిపాలిటీగా కూడా అప్ గ్రేడ్ ఉత్తర్వులు త్వరలోనే వస్తాయన్నారు. ప్రధాన అపవాది తనపై గతంనుంచి ఉందని కో ఎడ్యుకేషన్ డిగ్రీ కళాశాల మంజూరి అవుతుందని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు ఎక్కువగా లబ్ధి పొందేది స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, జనగామ ప్రాంతమేనని, ప్రధాన కాలువలలో మట్టి, ఇసుక మేటలు చేరి కూడుకుపోయాయని మరమ్మత్తులు చేస్తే 50వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. నష్కల్ నుంచి జఫర్గడ్ మీదుగా పాలకుర్తి, గండి రామారం ఎత్తిపోతల పథకం, అశ్వరావుపల్లి కుడి కాలువ పనులన్నిటిని తప్పకుండా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చించి చేపిస్తానని సీఎం హామీ ఇచ్చినట్లు తెలిపారు. రూ.200 కోట్లతో రోడ్ల నిర్మాణం, చిలుపూరు, వేలేరు కొత్త మండలాల పరిధిలో అభివద్ధికి నెలలోపుట ప్రభుత్వ ఉత్తర్వులు రాబోతున్నాయని, జూన్ 2026 గడువు లోపు పనులన్నీ పూర్తి అవుతాయని అన్నారు. దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి, రాష్ట్రంలో ఇండ్లులేని అర్హులకు నాలుగున్నర లక్షల ఇందిరమ్మఇండ్లు రాజకీయాలకతీతంగా అందించే విధంగా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు అభివద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రజాసేవకు అంకితం కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, సీనియర్ నాయకులు సీహెచ్. నరేందర్ రెడ్డి, పొట్లపల్లి శ్రీధర్‌రావు, లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మంచాల ఎల్లయ్య, మామిడాల లింగారెడ్డి, మండల అధ్యక్షుడు శిరీష్ రెడ్డి, బొల్లం అజయ్, బొమ్మిశెట్టి బాలరాజు, మేకల నరేందర్, బూర్ల శంకర్, గన్ను నర్సింహులు, బెల్లపు వెంకటస్వామి, తెల్లాకుల రామక్రిష్ణ, బిర్రు మధు, ఐలపాక శ్రీనివాస్, మారపాకవసంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రులపై అధ్యయనమంటే భయమెందుకు..?

- ప్రజారోగ్య పరిరక్షణలో రాష్ట్రప్రభుత్వం విఫలం
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ప్రజారోగ్య పరిరక్షణలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వాసుపత్రులపై అధ్యయనమంటే రాష్ట్ర ప్రభుత్వానికి భయమెందుకని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రశ్నించారు. గురువారం చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య పరిస్థితులను చూసి ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండకపోవడం, ఆసుపత్రి పరిశుభ్రంగా ఉండకపోవడం చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని స్పష్టమవుతుందన్నారు. ప్రభుత్వం ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా ప్రభుత్వంపై పోరాటం కొనసాగుతూనే ఉంటుందన్నారు. పల్లెల్లో ప్రజలు విష జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఈ పాలకులకు పట్టినట్టుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలు నమ్మకం కోల్పోయే రీతిగా ఉందని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సత్యపాల్ రెడ్డి ఆశయాన్ని కొనసాగిద్దాం

నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో రఘునాథ్ పల్లి మండలం గబ్బెట గ్రామంలోని గంగసాని కుటుంబానికిఎంతో ఘన చరిత్ర గల కుటుంబంలో పుట్టిన మహా వీరుడని మన ఎర్రజెండా ముద్దుబిడ్డ గంగసాని సత్యపాల్ రెడ్డి అని రాజారెడ్డి అన్నారు. గురువారం జనగామ సిపిఐ జిల్లా కార్యాలయంలో అమరజీవి కామ్రేడ్ గంగసాని సత్యపాల్ రెడ్డి ఎనిమిదో వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఆది సాయన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రఘునాథ్ పల్లి మండలము గబ్బెట గ్రామములోని గంగసాని కుటుంబా లకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎంతో వీరోచిత చరిత్ర ఉందన్నారు. ఆయన ఆశయాలను సాధించేందుకు ప్రజా ఉద్యమాలు నిర్మించుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరు సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగళంపల్లి జనార్ధన్, జిల్లా నాయకులు సోప్పరి సోమయ్య, మోటె శ్రీశైలం, చామకూర యాకూబ్, యేండ్రు వైకుంఠం, గుర్రం మధు, గొలనుకొండ నాగరాజు, దయ నగేష్, సుదర్శన్, వెంకటాద్రి, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఈరోజు బచ్చన్నపేట మండల్ పరిధిలో వివిధ గ్రామాల్లో అదనపు ట్రాన్స్ఫార్మర్స్ ట్రాన్స్‌కో అధికారులు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో రెండు 100 కేవిఏ ట్రాన్స్ఫార్మర్లు, పోచన్నపేటలో సింగిల్ ఫేస్ 25 కెవిఏ ట్రాన్స్ఫార్మర్, వీఎస్ఆర్‌నగర్‌లో సింగిల్ ఫేస్ 25 కె వి ఏ ట్రాన్స్ఫార్మర్, కట్కూరు గ్రామంలో రెండు సింగిల్ ఫేస్ 25 కెవిఏ ట్రాన్స్ఫార్మర్లు, ఆలింపూర్ గ్రామంలో రెండు సింగిల్ ఫేస్ 25 కెవిఏ ట్రాన్స్ఫార్మర్లు, కేశిరెడ్డిపల్లి గ్రామంలో రెండు సింగిల్ ఫేస్ 25 కెవిఏ ట్రాన్స్ఫార్మర్లను వేణుగోపాల్ ఏడిఈ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏడీఈ మాట్లాడుతూ గ్రామాల్లో లో వోల్టేజ్ ప్రాబ్లం లేకుండా మొత్తం పది అదనపు ట్రాన్స్ఫార్మర్లను దాదాపు రూ.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేశామన్నారు, ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ ఏఈ, అజయ్ సబ్ ఇంజనీర్, సారయ్య ఎస్ ఎల్ ఐ, దీనయ్య లైన్స్పెక్టర్, అశోక్ బాబు లైన్ ఇన్స్పెక్టర్, జలంధర్ లైన్మెన్, రాములు లైన్మెన్, ఈవీన్ రెడ్డి లైన్మెన్, ఏఎల్ఎంలు, రాజు కాంట్రాక్టర్ మరియు కట్టర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనపర్చిన విలియంకేరీ విద్యార్థి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఇటీవల హైద్రాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన సౌత్‌జోన్ అంతర్‌రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో హనుమకొండ విలియం కేరీ బాప్టిస్ట్ హైస్కూల్ ఇంఛార్జ్ కె. విద్యాకర్ విద్యార్థి ఓ. అభినయ్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పోతుల ప్రవీణ్ కుమార్‌ని అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే విద్యార్థి జి.అభినాష్‌కు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.ఎం.ప్రభాకర్, వైస్ ప్రిన్సిపాల్ దేవయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సునీల్ పాల్గొన్నారు.

స్వచ్ఛతాహి సేవా యజ్ఞంలా సాగాలి

- చిల్పూర్ మండల ప్రత్యేకాధికారి మాధవీ లత



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

స్వచ్ఛతాహి సేవా యజ్ఞంలా సాగాలని చిల్పూర్ మండల ప్రత్యేకాధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవీలత అన్నారు. గురువారం మండల కేంద్రంలో గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రజలందరూ భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీలు బలోపేతం కావాలంటే పారిశుధ్య పనులు మెరుగుపడాలన్నారు. అనంతరం గ్రామ పంచాయితీ కార్మికులకు ప్రమాదభీమా, గుర్తింపు కార్డులు అందించారు. అలాగే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు కూడా అందించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ మధుసూదన్, అన్నిగ్రామాల పంచాయితీ కార్యదర్శులు, గ్రామ పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఉపాధ్యాయులకు టైం స్కేల్ కల్పించాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం అనే రాజ్యాంగ విలువను తుంగలో తొక్కి కేజీబీవీ ఉపాధ్యాయులతో కూడా రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పని చేయించుకుని కన్సాలిడేటెడ్ వేతనాలు చెల్లిస్తూ వెట్టి చాకిరి చేయిస్తుందన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులను రెగ్యులర్ ఉద్యోగులుగా పరిగణించాలని, టైం స్కేల్ కల్పించి వెట్టి చాకిరీ నుంచి విముక్తి చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. టిపిటిఎఫ్ సభ్యత్వ నమోదులో భాగంగా మండల కమిటీ ఆధ్వర్యంలో జనగామలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మకంచ, చౌడారం కేజీబీవీ పాఠశాల, మోడల్ స్కూల్, మరిగడి, గానుగు పహాడ్, వెంకిర్యాల పాఠశాలలు గురువారం సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జనగామ మండల శాఖ అధ్యక్షులు ఎం గణేష్, ప్రధాన కార్యదర్శి ఎం.కనకయ్య, జిల్లా కౌన్సిలర్ ఏ.రాజారెడ్డి, శ్రీనివాస్ మండల కమిటీ సభ్యులు సత్య వర్ధన్ రెడ్డి, మధు, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమిత్ర ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా గుర్తింపు కార్డులు , జీవనమిత్ర,పోస్ట్ ఆఫీస్ బీమా కార్డు ల అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి హతిరామ్ ,ఎంపిడివో జలంధర్ రెడ్డి, వైద్య అధికారి రవితేజ, ఎంపిఓ రఘురామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన చంద్రమౌళి



నవతెలంగాణ-వేలేరు

విద్యాశాఖ ఆదేశాల మేరకు మండల విద్యా వనరుల కేంద్రలో వేలేరు ఎంఈఓగా జెడ్పిహెచ్ఎస్ ఎర్రబెల్లి గెజిటెడ్ హెచ్ఎం మొగిలిచర్ల చంద్రమౌళి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జెడ్ పి హెచ్ ఎస్ వేలేరు కాంప్లెక్స్ హెచ్ఎం జి.రాజన్న, పిఆర్టియుటిఎస్ మండల అధ్యక్షులు ఆర్.భాను ప్రసాద్ రెడ్డి, సంఘ నాయకులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, సిఆర్పి మొగిలిచర్ల శ్రీనివాస్, చంద్రరాజు వెంకటేష్ తదితరులు భాకాంక్షలు తెలిపారు.

ఎంఈవోగా నక్క విజయ్‌కుమార్

నవతెలంగాణ-ఆత్మకూరు

మండల వైద్యశాఖ అధికారిగా నక్క విజయ్ కుమార్ ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని అ క్కంపేట జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న ఆయనకు ప్రభుత్వం ఎంఈవో గా ఉద్యోగోన్నతి కల్పించింది. మండలానికి వైద్యశాఖ అధి కారి నియమించడంతో మండలంలోని ఆయా గ్రామాల పాఠశాలలో ఉన్న సమస్యలు సత్వరంగా తీరుతాయని ప్రజలు ఆశిస్తున్నారు.

సీఐ సంతోష్‌కు ఉత్తమ అధికారి అవార్డు

నవతెలంగాణ-ఆత్మకూరు



పౌర సేవలో ఉత్తమమైన సేవలు అందించినందుకు గాను ఆత్మకూరు సీఐ ఆర్.సంతోష్ కుమార్ రాష్ట్ర పోలీస్ డిజిపి జితేందర్ చేతుల మీదుగా బెస్ట్ సిటిజన్ సర్వీస్ అవార్డును అందుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు అందిస్తున్న సేవలతో పాటు విధి నిర్వహణలో చూపిస్తున్న ప్రతిభ ఆధారంగా ప్రతినెల రాష్ట్రంలో ఎంపిక ఎంపిక చేసిన పోలీస్ స్టేషన్ కు ఉత్తమ సేవలు అందజేయడం జరుగుతుంది. గత జూలై ఆగస్టు మాసాలకు సం బంధించి ఉత్తమ పౌర సేవలు అందించినందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలోని ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ కు బెస్ట్ సిటిజన్ సర్వీస్ అవార్డుకు ఎంపిక చేస్తూ రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా ఆత్మకూర్ ఇన్స్పెక్టర్ సంతోష్ లకు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆత్మకూరు పోలీసులను అభినందించారు.

జిల్లాస్థాయి పోటీలకు ఈషామాన్విత

నవతెలంగాణ-పరకాల



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 24, 25 తేదీలలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించగా ఎస్సార్ పాఠశాల విద్యార్థి రామోజు ఈషా మాన్విత జిల్లాస్థాయి కోకో పోటీల్లో ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి కోకో పోటీల్లో ఎంపికైనందుకు విద్యార్థిని సత్కరించి అభినందనలు తెలిపారు.

బార్ షాపులపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా అదేశాల మేరకు హనుమకొండ టాస్క్‌ఫోర్స్ పోలీసులు హన్మకొండ పోలీసుస్టేషన్ పరిధిలోని డబ్బాలు జంక్షన్ వద్ద గల శ్రీరామ బార్ అండ్ రెస్టారెంట్లో నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 5:30 గంటల సమయానికే మద్యంవిచ్చలవిడిగా విక్రయిస్తుండగా బార్‌షాపుపై దాడిచేసి కౌంటర్ పై ఉన్న మాచర్ల శ్రీనివాస్, యజమాని రవీందర్‌ల నుండి రూ.3,890లు విలువ గల మద్యంను, కౌంటర్‌లో ఉదయం నుండి మద్యం విక్ర యాలు చేసిన రూ.3,650లు నగదు స్వాధీనపర్చుకొని విచారణ నిమిత్తం హన్మ కొండ పోలీసులకు అప్పగించారు. ఈ అక్రమ మద్యం అమ్మకాలు పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రవికుమార్, ఎస్.ఐ శరత్, టాస్క్‌ఫోర్స్ టీంని టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూధన్ అభినందించారు.

ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దేశ అభివృద్ధికి ప్రధాన ఆటకంగా మారిన కుల,మత ,లింగ ,ఆర్థిక అసమానతలను కూకటివేళ్లతో పకలించి వేసి దోపిడి, పీడన, అణిచివేత లేని సమానత్వ సమాజస్థాపనకు నేటి విద్యార్థులంతా శాస్త్రీయ దకృథంతో కూడిన ప్రశ్నించే తత్వాన్ని, ప్రజాస్వామిక లక్షణాలను అలవర్చుకోవాలని కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ వై.వెంకయ్య, డాక్టర్ ఈసం నారాయణ లు విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం కాకతీయ యూనివర్సిటీలో పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పీడీఎస్‌యూ 50 వసంతాల స్వర్ణోత్సవ సభ కామర్స్ సెమినార్ హాల్‌లో జిల్లా అధ్యక్షులు అలవాల నరేష్ అధ్యక్షతన జరిగింది. కేయూ మొదటి గేటు నుండి రెండవ గేటు వరకు భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి విద్యార్థి యువతలో ప్రగతిశీల భావాలు లోపించటం వలన విదేశీ పాశ్చాత్య సంస్కృతికి గురవుతూ, డ్రగ్స్, మాదకద్రవ్యాలు, ధూమపానం, మద్యపానం దురాలవాట్లకు గురై విలువైన నిండు జీవితాలను నాశనం చేసుకుంటూ కన్న తల్లిదండ్రులకు, సమాజానికి తీరని శోకాన్ని మిగిల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కంపాటి పృథ్వీ, కొత్తపల్లి రవి, రాష్ట్ర నాయకులు ముల్క రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నరసింహారావు, వినయ్, వంశీ, హర్షరవి, రాజు, అజాహర్, కేయూ నాయకులు అశోక్, నరేష్ ,పృథ్వీరాజ్, అనూష, సంగీత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోటుబుక్‌ల పంపిణీ

నవతెలంగాణ-కొడకండ్ల



లయన్స్ క్లబ్ మన జోన్ చైర్ పర్సన్ లయన్ రేపూరి శ్రీదేవి పుట్టినరోజు సందర్భంగా కొడకండ్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో గురువారం మండలంలోని పాకాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అంగన్వాడి పిల్లలకు బుక్స్ నోట్ బుక్స్ బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ రాము మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ సెక్రటరీ రాము తో పాటు లైన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.